స్థాపితము 1925 రిజిస్టరు నెం A--92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 28 : : హైదరాబాద్, సోమవారం 30-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

కావలసినంత ధాన్యం నిల్వ, కాని గోదాముల సమస్య!

హైదరాబాద్, జన 29

దేశ ఆహార పరిస్థితి ఇప్పుడున్నంత సంతృప్తికరంగా ఎప్పుడూ ముందెన్నడూ లేదని యీ రాత్రి మహారాష్ట్ర మంత్రుల సమావేశ సభలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ పాటిల్ ప్రకటించారు. ప్రభుత్వం వద్ద ధాన్యం నిల్వలు పెరిగిపోయినందున వాటిని నిల్వచేసేందుకు [illegible] నిల్వలన్నిటినీ కొంటున్నామని ఆయన అన్నారు. మొదటి ప్రణాళికలో [illegible] 2.8 శాతం అధికోత్పత్తి జరిగితే రెండో ప్రణాళిక మొదట మూడేళ్లలో 4 శాతం అధికోత్పత్తి జరిగిందన్నారు. 59-60 లో ప్రకృతి వైపరీత్యాలవల్ల కొంత ఉత్పత్తి తగ్గినా 60-61 లో తిరిగి పెరిగిందన్నారు.

కాంగో దళాలను నిరాయుధం చేయాలని కసాపుబు

లియోపోల్డ్‌విల్లే, జనవరి 29: కర్నాలీ మొదటి అధీనంలోఉన్న కటంగాను మరలా యిచ్చివేయటానికి కాంగో ప్రభుత్వం పెట్టిన షరతుల్ని నిరాయుధం చేయాల్సిందిగా ప్రెసిడెంట్ కసాపుబు ఐక్యరాజ్య సమితిని కోరాడు. నిన్న ఈ కోర్కెతో ఒక లేఖ నాతడు శ్రీ రాజేశ్వర దయాళ్‌కు పంపాడు. మొదటి దళాలను చుట్టుముట్టి లుముంబా అనుకూల దళాలు ఆదరణ, విక్టాక్ లుండులా నాయకత్వాన లియోపాల్డ్‌విల్లీ పైపు పురోగమిస్తున్నందున యీ కోర్కెను కసాపుబు వెల్లడించినట్లు తెలుస్తున్నది.

కుటుంబ నియంత్రణావశ్యకత వివాద విషయం కానేకాదు

"జనాభా సమస్యను ధైర్యంతో ఎదుర్కొందాం"

కేంద్రాహారమంత్రి ప్రసంగం

నగరంలో భారత కుటుంబ నియంత్రణ చతుర్థ మహాసభలు ప్రారంభం

హైదరాబాద్, జన 29

దేశాన్ని యీనాడెదుర్కొంటున్న అధిక జనాభా సమస్య చాల తీవ్రమైనదైనప్పటికీ మనం భయభ్రాంతులం కానక్కర లేదనీ ధైర్యంతో నిశ్చయంతో ఆ సమస్యను ఎదుర్కొవాలనీ కేంద్రాహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అఖిల భారత కుటుంబ నియంత్రణ చతుర్థ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ప్రణాళికా విజయానికి అనువైన సామాజికాలన్నీ సాధించే నిమిత్తం జనాల సంఖ్య తగ్గించడానికి కుటుంబ నియంత్రణం చేపట్టబడినదనీ గ్రామ ప్రాంతాలలో యీ కుటుంబ నియంత్రణ ప్రచారం జరిపి అక్కడి ప్రజలను ఒప్పించి వారికి చవుకగా కుటుంబ నియంత్రణావకాశాలు కల్పించాలనీ ఉందనీ శ్రీ పాటిల్ అన్నారు.

ఈ మహాసభకు [illegible] మంత్రి శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. ఈ మహాసభ ఆరు దినాలు పాల్గొనుతుంది. [illegible] దేశం నలుమూలలనుండియేకాక పాకిస్తాన్, సిలోన్, సింగపూర్, ఆస్ట్రేలియాల నుండికూడా [illegible] ప్రతినిధులు పరిశీలకులు యీ మహాసభకు హాజరవుతున్నారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్, ప్రధాని నెహ్రూ [illegible] సందేశాలు అందాయి.

శ్రీ పాటిల్ తన ప్రారంభోపన్యాసంలో యిక మనదేశంలో కుటుంబ నియంత్రణం ఎంతమాత్రం వివాదాస్పద విషయం కాదనీ మన దేశ ఆర్థిక సాంఘిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణం అత్యవసర విధానమని తేల్చబడిందనీ తెలిపారు. ఆర్థిక దైన్యంవల్ల సాంఘిక దైన్యం. సాంఘిక దైన్యంవల్ల ఆర్థిక దైన్యం ఇదొక విషవలయంగా ఏర్పడింది. దీన్ని ఛేదించడానికిబహుముఖకృషిఅవసరం ఇందుకు ఆహారోత్పత్తిని పారిశ్రామికోత్పత్తిని అధికం చేయాలనీ, జనాల సంఖ్య తగ్గించాలనీ మనం సంకల్పించి కృషి చేస్తున్నాం. ఈ రెండు పద్ధతులు కూడా ఒకదాని కొకటి సహాయకరంగానే ఉంటాయి అందువల్ల అధికోత్పత్తి, కుటుంబ నియంత్రణం వేగవంతంగా సాధించబడితే దేశ ప్రజల జీవన స్థాయి త్వరితంగా పెరుగగలదు అని శ్రీ పాటిల్ హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ ప్రతి వ్యక్తీ తన భార్య ఆరోగ్యాన్ని కాపాడేందుకు కుటుంబ నియంత్రణాన్ని అమలుపరచడం తన విధిగా భావించాలని కోరారు.

శ్రీమతి ప్రేమలతా గుప్త ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

లుముంబా విముక్తికి భద్రతా సంఘం కృషి చేయాలి

జెకోస్లావేకియా అభ్యర్థన

ప్రేగ్, జనవరి 29

పాట్రిస్ లుముంబాను వెంటనే విముక్తి చేయునని కాంగోలో న్యాయబద్ధమైన లుముంబా ప్రభుత్వ అధికారమును దాని కప్పగించుటకు అంతర్జాతీయ భద్రతాసంఘం తీవ్రచర్యలు తీసుకోవాలని జెకోస్లావేకియా నేడు కోరింది.

ఎలిజబెత్ రాణి పౌర సన్మాన సభ తర్వాత కోలాహలం

60 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జన 29

నిన్న మధ్యాహ్నం ఇచట రాంలీలా మైదానములో బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌కు ఆమె భర్త ఎడింబరోకు పౌర సన్మానము జరిగినవెంటనే ప్రజలలో కోలాహలం బయలుదేరి తత్ఫలితంగా 60 మందికి గాయాలు తగిలినవి. వీరిలో 6 గురిని చికిత్సకై వైద్యశాలలో ప్రవేశపెట్టారు.

డోకూరులోవిద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవం

డోకూరు, జనవరి 29

జనవరి 20 న రాత్రి 9-30 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య డోకూరు గ్రామములో విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవమును జరిపారు.

గ్రామములోని ఆబాలగోపాలమే గాక పరిసర గ్రామాదుల ప్రజలు, ప్రముఖులు మరియు మొత్తము జిల్లా అధికారులు ఆనధికారులు 2000 మందికి పైగా కార్యక్రమములోపాల్గొనిరి.

వందేమాతరంతో కార్యక్రమ మారంభమయ్యెను గ్రామపంచాయతీ తరపున పంచాయతీ నభ్యులగు శ్రీ బి. ఆనంతరెడ్డిగారి ద్వారా ముఖ్యమంత్రి గారికి సన్మాన పత్రము సమర్పింపబడెను.

కన్నులకు మిరుమిట్లు గొలుపు విద్యుద్దీప కాంతిలో శ్రీ దామోదరం సంజీవయ్యగారు సమాజములో వ్యాపించిన అజ్ఞానాంధకారమును గురించి అమూల్య సందేశమిస్తూ దేశాభ్యుదయమునకు ప్రజలు పాటు పడవలయుననియు వ్యవసాయవృద్ధికి ఉద్యుచ్ఛక్తి చాలా సహకరించునని పదోద్బోధించిరి.

అవధాన పంచానన శ్రీ కోట్ల బాలబ్రహ్మశాస్త్రి శతావధాని (డోకూరు) అభినందన కావ్యగానము చేశారు.

శ్రీ మురళీధరరెడ్డి (ఎమ్.ఎల్.ఏ. ఆత్మకూరు) కృతజ్ఞతలు సమర్పించిరి. అనంతరం జనగణతో సమావేశము ముగిసెను. రాత్రికి స్థానిక విద్యార్థుల ద్వారా "శిశుపాల వధ" నాటకము ప్రదర్శింపబడినది.

ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠు నివారణ వారోత్పవం

ఆకాశవాణి, (హైదరాబాద్)

ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 29

ఆంధ్రప్రదేశ్‌లో జరుగనున్న కుష్ఠు వారణ వారోత్పవ సందర్భంలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. ఈ నెల 29 వ తేదీ రాత్రి 8 గంటలకు రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు యిచ్చిన సందేశంతో యీ కార్యక్రమాలు ప్రారంభమయినాయి.

ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరు, డాక్టర్ కె. ఎన్. రావు యీ నెల 31 వ తేదీన రాత్రి 9 గం. 45 ని.లకు "ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠు నివారణ కృషి ప్రగతి" అన్న విషయమై ప్రసంగిస్తారు.

1961 ఫిబ్రవరి 2 వ తేదీ సాయంత్రం 7 గం. 15 ని.లకు డాక్టర్ ఎస్. ఎన్. మాధుర్ "హింద్ కుష్ఠు నివారణ సంఘం కార్యక్రమాన్ని" గురించి చేసే ప్రసంగం హైదరాబాద్ "ఎ" మీటర్లపై ప్రసారం చేయబడుతుంది.

ప్రొగాటూల్స్ సంస్థ

అప్రెంటిస్‌లకు తిరిగి ఉపాధి

హైదరాబాదు, జన 29

ప్రొగాటూల్స్ కార్పొరేషనులో అప్రెంటిస్‌లను చేర్చుకొనే పద్ధతి 1960 జూన్‌లో నిలుపుదల చేయబడింది. మరల 83 మందిని యిటీవల అప్రెంటిస్‌లుగా తిరిగి పనిలో చేర్చుకోవటం జరిగిందని కార్పొరేషన్ సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ పి. పార్థసారథి నేడు వెల్లడించారు.

ఈ విషయంలో సిబ్బంది యూనియన్, పాలకవర్గాన్ని అభ్యర్థిస్తూనే వున్నదని దానిదృష్ట్యా సంస్థ యజమానులు 82 మందికి తిరిగి పనులలో చేరుటకై యింటర్వ్యూకు రమ్మని ఉత్తర్వులు పంపారని, యింటర్వ్యూ వచ్చేనెల 5 న సంస్థ కార్యాలయంలో జరుగుతుందని ఆయన తెలిపారు

అసభ్య సినిమా పోస్టర్లు

నిరోధానికై బొంబాయిలో ఒక సంఘము నేర్పాటు

చేయనున్నట్లు వార్త

బొంబాయి, జనవరి 29

అసభ్య సినిమాపోస్టర్లను రూపుమాపుటకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిన్ననిచట సమావేశమైన పౌర ప్రతినిధులు కోరారు. ఈపౌర ప్రతిధులు మళ్ళీ సమావేశమైనపుడు సంఘాన్ని నియమిస్తారట. ఈ ఉద్యమమును ఆచార్యభావే ప్రారంభించారు.

రు. 14 కోట్ల ఖర్చుతో మధ్యప్రదేశ్‌లో కిరిగితపు మిల్లు స్థాపన

అమెరికాచే రు 9 కోట్ల యుద్ధం

భోపాల్, జనవరి 29

మధ్యప్రదేశ్ సంకలి ఆస్టూయిలో విదేశీ ఆర్థిక, సాంకేతిక సహాయాలతో ప్రయివేటు రంగమున రు. 14 కోట్ల వ్యయంతో స్థాపింపబడుచున్న కిరిగితపు మిల్లు 1963 జూన్, జూలై మాసములందు ఉత్పత్తి సారంభించగలదు, 1200 ఎకరముల విస్తీర్ణమైన భూమిపై స్థాపింపబడు యీ మిల్లులో రోజుకు 150 టన్నుల కాగితము ఉత్పత్తి కాగలదట. అమెరికా సంస్థయగు "బెలాయిట్ ఐరన్ వర్క్స్" మిల్లుకు అవసరమగు యంత్రములను సంభరా చేయగలదు పై సంస్థ అధికారులు అప్పుడే ఇచటికి వచ్చారు. వచ్చే 6 మాసాలలో యంత్ర పరికరాలుకూడ రాగలవట. 6 గురు భారతీయులను కాగితపు టెక్నాలజీ విద్య నభ్యసించుటకు ఆ మెరికా దేశమునకు అంపుట జరిగినది. అట్లాంటా ఈస్టరన్ ఇంజనీరింగ్ కంపెని సాంకేతిక సహాయము చేయుటకు అంగీకరించినదట. ఓరియంట్ పేపర్ మిల్స్ ఆధ్వర్యమున స్థాపింపబడనున్న యీ మిల్లుకు అమెరికా ప్రభుత్వము 1[illegible] మిలియన్ డాలర్ల (రు. 9 కోట్లు) ఋణమును మంజూరు చేసింది

నిరాహార దీక్ష

శ్రీ శంకర్‌లాల్ గైక్వాడ్ చే

హైదరాబాద్, జనవరి 29

రాష్ట్రంలోని ముఖ్య రాజకీయాల నంతమొందించడానికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు శ్రీ శంకర్‌లాల్ యీ నెల 30 వ తేదీ ఉదయం 11 గంటలకు గాంధీ భవన్ ఆవరణలో నిరాహారదీక్షకు పూనుకొంటారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సాధారణ ప్రజలకు, దేశ నాయకులకు, ప్రభుత్వాధినేతలకు ముఖ్య రాజకీయాల ప్రాబల్యంతో సర్వత్రా అలముకొంటున్న అనారోగ్య వాతావరణాన్ని యీ కృతంగా వివరించాలని, తద్వారా ముఖ్య తత్వాన్ని సమూలముగా నిర్మూలించే ఉద్దేశ్యముతో ఆయన దీక్షను ప్రారంభిస్తున్నారని చెప్పబడుచున్నది. గైక్వాడ్ యీ సందర్భంలో ఒక ప్రకటనకూడా చేశారు.

శ్రీనగర్‌లో మంచు వర్షము

శ్రీనగర్, జన 29

శ్రీనగర్ తదితర ప్రాంతాలలో మొన్నరాత్రి అధికంగామంచు వర్షము కురిసిన ఫలితంగా శ్రీనగర్, ఇతర కాశ్మీర్ భాగాలందు మళ్ళీ తీవ్ర శీతలము వ్యాపించింది. ఇచటికందిన సమాచారాలనుబట్టి ఎత్తు ప్రదేశములందు మంచు అధికంగా కురిసినట్లు తెలుస్తున్నది.

'ఐతే గర్భస్రావాల్ని చట్టబద్ధం చేయము'

కేంద్రారోగ్యమంత్రి వెల్లడి

కుటుంబ నియంత్రణ బోర్డు పదవ సమావేశంలో శ్రీ కర్మార్కర్ వివరణ

హైదరాబాద్, జన 29

కుటుంబ నియంత్రణ కార్యక్రమము విజయవంతము అయ్యేందుకు గర్భస్రావాల్ని చట్టబద్ధం చేయడానికి భారత ప్రభుత్వ విముఖతను యీవేళ కేంద్రారోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ కేంద్ర కుటుంబ నియంత్రణ బోర్డు పదవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వెల్లడించారు.

జపాన్‌లో గర్భస్రావాల్ని చట్టబద్ధం చేశారుగాని కొన్నాళ్ల పిమ్మట ఫలితాల్ని సమీక్షించి దానివలన స్త్రీల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతినగలవు కాబట్టి ఆ చట్టాన్ని ఉపసంహరించుకున్నారని చెప్పారు శ్రీ కర్మార్కర్ తెలిపారు. గర్భస్రావాల్ని చట్టబద్ధం చేయడం మంచి పద్ధతి కాదని భారత ప్రభుత్వము భావించిందని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్ వైద్య మంత్రి శ్రీ పి.వి.జి. రాజు కేంద్ర కుటుంబ నియంత్రణ బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ గర్భస్రావాల్ని చట్టబద్ధంచేయాలని ప్రస్తావించిన మీదట శ్రీ కర్మార్కర్ పైప్రకటన చేశారు.

మద్రాసు ఆరోగ్య మంత్రి శ్రీ మాణిక్యవేలు కూడా ఈ సమావేశములో ప్రసంగిస్తూ గర్భస్రావాల్ని చట్టబద్ధంచేసే పద్ధతిని వ్యతిరేకించారు. ఈ పద్ధతి వలన స్త్రీల ఆరోగ్యం దెబ్బతింటుందని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర వైద్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు తన ప్రసంగంలో కుటుంబ నియంత్రణను ఒకసహేతుక శాస్త్రీయ విధానముగా భారత ప్రభుత్వంచేపట్టినందున గర్భనిరోధానికి సంబంధించిన మూఢనమ్మకాలు వ్యతిరేకతల్ని తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు.

శ్రీ కర్మార్కర్ గతకొన్నేళ్లుగా కుటుంబ నియంత్రణ రంగంలో అభివృద్ధి గోచరిస్తున్నదన్నారు. మూడో ప్రణాళికలో కుటుంబ నియంత్రణాన్ని విస్తృతంగా అమలు పరిచేందుకు జాతీయ స్థాయిలో ప్రస్తుతం ఉన్న బోర్డుకాక రాష్ట్ర స్థాయిలోను జిల్లా జిల్లాకు, పంచాయతి సమితి స్థాయిల్లోనూకూడా కుటుంబ నియంత్రణ సంకూలు ఏర్పాటై పని చేయవలసి ఉంటుందన్నారు. కుటుంబ నియంత్రణాన్ని సాధారణ ఆరోగ్య కార్యక్రమంతో కలిపి అమలు పరచాలని ఆయన కోరారు జిల్లా స్థాయిలోని వైద్యసిబ్బంది కుటుంబ నియంత్రణ వ్యవహారంలో శిక్షణ ఇప్పించాన్నారు.

సంతానం కలుగకుండా ఎక్కువ మంది ఆపరేషన్లు చేయించుకున్న రాష్ట్రానికి షీల్డు బహూకరించే ఉద్దేశాన్నికూడా శ్రీ కర్మార్కర్ వెల్లడించారు.

ముఖ్యమంత్రి, ఎ.సి. లతో పళ్లంరాజు చర్చలు

ఉభయ వర్గాల మధ్య సామరస్య సాధనకు ప్రదేశ్ అధ్యక్షుని ప్రయత్నాలు

హైదరాబాద్, జన 29

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. పళ్లంరాజు ఈరాత్రి భిన్నవాద కాంగ్రెసు ప్రముఖుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇంటికి వెళ్ళి ఆయనతో సమావేశంచారు. రాష్ట్ర రాజకీయాలలోని ఉభయవర్గాల మధ్య సామరస్య సాధనకు శ్రీ పళ్లంరాజు చేస్తున్న ప్రయత్నాల సందర్భములో ఈసమావేశం జరిగింది. ఇరువురిచర్చలు అంతాలూ రహస్యంగా ఉంచబడ్డాయి

శ్రీ పళ్లంరాజు ఈఉదయంముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కూడాకలిసి భిన్నవాద వర్గంవారు అందజేసిన రిక్విజిషన్ నోటీసును గురించి మాట్లాడాడు. తాను ఉభయవర్గాల మధ్య సామరస్యసాధనకు కృషి చేస్తానని ఆయన విలేకరులతో అన్నారు. ఉభయ వర్గాలవారితో తాను చర్చలకు ఆహ్వానించినట్లు శ్రీ పళ్లంరాజు తెలిపారు. తనకృషి విజయవంతం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ పళ్లంరాజు వక్తంచేశారు.

డా॥ సిద్ధాంతకు గౌరవపట్ట ప్రదానం

కలకత్తా, జన 29

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఎస్. కె. సిద్ధాంతకు కలకత్తా విశ్వ విద్యాలయము ప్రత్యేక స్నాతకోత్సవంలో నిన్న గౌరవ పట్టాన్ని బహూకరించింది. ఉత్సవమునకు అధ్యక్షత వహించిన విశ్వ విద్యాలయాధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ఉన్నపిస్తూ డా॥ సిద్ధాంత సేవలను ఉగ్రకించారు. గత సంవత్సరమే కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవిని వదలి సిద్ధాంత ఢిల్లీ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా అధికారమును స్వీకరించారు

హుమాయూన్ కబీర్‌కు మాతృ వియోగం

న్యూఢిల్లీ, జన 29

కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్‌కు మాతృ వియోగము సంభవించింది. ఆయన ఎలిజబెత్ రాణితో తన ఆగ్రా పర్యటనం విరమించుకొని ఢాకా వెళ్ళిపోయారు.

ప్రదర్శనలో స్త్రీలకు సాంస్కృతిక కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 29

హైదరాబాదులో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన జరుగుతున్న కాలంలో సమాచార పౌరసంబంధాల శాఖ ధారావాహినిగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలక్రింద, జనవరి 25 న ఎగ్జిబిషన్ థియేటరులో స్త్రీలకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆనాడు అధ్యక్షతవహించిన శ్రీమతి బిందీలూధర్ ప్రేక్షకులనుద్దేశించి ప్రసంగిస్తూ, అభివృద్ధికార్యక్రమాలకు బహుళ జనాదరణ చేకూర్చటంలో ప్రేక్షకులకు కూడ పాత్ర వున్నందున అంతా యీ సాంస్కృతిక కార్యక్రమాలపట్లఆసక్తి చూపి, జాతీయసేవలో కుటుంబంలో ప్రతి ఒక్కరూ తమచేయినికలిపేట్లు చూడాలని విజ్ఞప్తి చేసింది.

కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాత్రి 9-15 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

నెహ్రూతో రాష్ట్ర పరిస్థితుల చర్చ

ఫ్రంట్ రిక్విజిషన్ నోటీసు అందినా, ప్రస్తుతానికి ముఖ్యమంత్రి మౌనం

మద్రాస్, జనవరి 29

పార్టీ కార్యవర్గమును రద్దుచేయు విషయాన్ని పరిశీలించుటకు రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ల ప్రత్యేక సమావేశమును యేర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వం వహించిన ఫ్రంటు ఇచ్చిన రిక్విజిషన్ నోటీస్ తగలడినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిచట ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో మొత్తం 293గురు సభ్యులున్నారు. లో 148 గురు రిక్విజిషన్ నోటీస్‌పై సంతకాలు చేశారు.

నిన్నటి రోజంతా తాను భారీ పరిశ్రమల ప్రణాళికా సంఘ సమావేశములో పాల్గొనినందున నేటి ఉదయమే రాయలసీమ పర్యటనకు బయలు దేరనున్నందున రిక్విజిషన్ నోటీస్‌ను పరిశీలించలేదని శ్రీ సంజీవయ్య తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఫిబ్రవరి మొదటి వారములో హైదరాబాదు నగరమునకు వచ్చినపుడు విభేదాలను తొలగించుదుద్దేశముతో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులతో చర్చించనున్నందున ప్రస్తుతానికివిషయమై మౌనము వహించుట ఉచితమని తాను భావిస్తున్నట్లు శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

జాతీయ కాంగ్రెసు వజ్రోత్సవాలు

జనవరి 30 నుండి ఫిబ్రవరి 5 వరకు

న్యూఢిల్లీ, జనవరి 29

అఖిల భారత జాతీయ కాంగ్రెసు వజ్రోత్సవాల సందర్భములో దేశంలోని రాష్ట్ర, జిల్లా, పట్టణ, తాలూకా మండలి కాంగ్రెసు యువజన మహిళా కాంగ్రెసుసంస్థల యాజమాన్యాన వాడవాడల వజ్రోత్సవ సభలు యీనెల 30 నుంచి వచ్చేనెల 5 వ తేదీవరకు జరపాలని అఖిల భారత కాంగ్రెసు సంఘం యిటీవల విడుదల చేసిన సందేశంలో పేర్కొన్నది.

సందేశంలోనిఅంశాలు సంక్షిప్తంగా దిగువ యివ్వబడినవి:

భారత జాతీయ కాంగ్రెసుకు 1960 డిసెంబర్ 28 వ తేదీతో 75 సంవత్సరాలు నిండినవి. భారత జాతీయ కాంగ్రెసు తొలిసమావేశము బొంబాయి పట్టణమున గోకుల్ దాస్ కళాశాల "గ్రేట్ హాల్" ఆవరణ లో 1885 డిసెంబర్ 28 వ తేదీ సోమవారము మధ్యాహ్నం జరిగినది. ఈ సమావేశమునకు ప్రముఖదేశనాయకులు హాజరయినారు. అయితే ఆనాడు శాసనాటిన బీజం ఒక మహావృక్షముగా పెరిగి 1920-1930 నాటికి కాంగ్రెసు ఒక మహాసంస్థగా రూపొందుతుందని వారు అనుకొనలేదు. ఈ 75 సంవత్సరాలలోనూ కాంగ్రెసు- రాజకీయ, ఆర్థిక, సాంఘిక, నైతిక, సాంస్కృతిక ఉద్యమాలలో నిరంతరం కృషి చేసి భారతజాతి హృదయాన్నే పూర్ణముగా మార్చివేసింది. ఇంకా మారుస్తున్నది. ఈసందర్భంలో భారత జాతీయ కాంగ్రెసు 75 వ జన్మదినోత్సవాన్ని మనమందరమూ సక్రమమగు పద్ధతిలో, సముచితముగా జరుపుకొని గత కాలములో కాంగ్రెసు ఎదుర్కొనిన పలువిధములగు ముఖ్య సంఘటనలనూ, సాధించిన గమనార్హములగు విజయాలనూ మరల ఒక్కమాటు స్మరించుకొనవలసిన అవసరం యెంతయినా ఉంది.

కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం 1960 డిసెంబర్ 17,18 తేదీలలో సమావేశమయింది. కాంగ్రెసు 75 వ జన్మదినోత్సవాన్ని 1961 జనవరి 30 వ తేదీనుండి వరుసగా వారము రోజులపాటు జరుపుటకు తీర్మానించినది. ఈఉత్సవాలలోప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు అన్నీ- ఒకే ఒకవిధంగా ఒక నిర్ణీత కార్యక్రమాన్ని అమలు జరపాలని మేము సూచించటంలేదు. ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కూడా తన కార్యక్రమాన్ని తానే రూపొందించుకోవచ్చును. యేమయినప్పటికీ కాంగ్రెసు మనదేశంలో బహుముఖాలుగా ప్రజాసంబంధమయిన కృషి నికొనసాగిస్తూ రాజకీయ, ఆర్థిక, సాం

(4 వ పేజీ చూడుడు)

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

ఫిబ్రవరిలో పంజాబ్‌నందు జరుగనున్నట్లు వార్త

గౌహతి, జన 29

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు కార్యదర్శుల సమావేశమును ఫిబ్రవరి 12, 13లలో జరుపుటకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి పిలుపు నిచ్చారని నిన్న నిచట అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు వర్గాల ద్వారా తెలిసింది.

పంజాబ్‌లో జరుగనున్న యీ సమావేశం ఎచట యేర్పాటుచేయబడుతుందో తర్వాత ప్రకటించబడుతుంది. ఇందులోరానున్న సాధారణ ఎన్నికల విషయాలు పరిశీలింపబడగలవట.

భారత్ సేవక్ సమాజ్‌కు రు. 20,000

గుజరాత్ ప్రభుత్వంచే అడ్‌హాక్ గ్రాంటు

అహమదాబాద్, జన 29

భారత్‌సేవక్ సమాజ్ గుజరాత్ శాఖకు గుజరాత్ ప్రభుత్వం 1960-61 సంవత్సరమునకు రు. 20,000 అడ్‌హాక్ గ్రాంటు నిచ్చింది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 ఫిబ్రవరి 10 వరకు

ప్రకటన

జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి సందర్భమున

నేడు ప్రదర్శనము మూసివుంచబడును.

రేపు పిల్లల రోజు

రు. 50/- నుండి రు. 500/- వరకు

పెద్దసాకులో బెనారస్ చీరలు

శుభముహూర్తములకు, బనారస్, బెంగుళూరు, కంచి, పట్టు చీరలకు

N.N CLOTH MERCHANT ESTD 1914

నీలకంఠం సర్సిములు

పిల్లు చేసేత బట్టలు మరియు

సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఆం.ప్ర. ఫోన్: 4907.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

1961 ఫిబ్రవరి 10 వరకు

ఎగ్జిబిషన్ థియేటర్‌లో

ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలను దర్శించండి!

ఫిబ్రవరి 1.5 భారతీయ నృత్యప్రదర్శనలు

శాయి, సుబ్బు

(ఆజాద్, అగ్గిరాముడు చిత్రాల ఖ్యాతి)

ఫిబ్రవరి 4న శ్రావ్యమైన సంగీత కచేరీ

శ్రీనివాస్, జానకి

(ప్రముఖ తెలుగు ప్లేబ్యాక్ సింగర్స్)

ఫిబ్రవరి 6, 7 తేదీలలో

భంగ్రా డాన్స్

(పంజాబ్ జానపద నృత్యం)

మనోహర దీపక్ బృందం

(నయాదౌర్ చిత్రం ఖ్యాతి)

ప్రవేశము టికెట్లపై.

నేడే గాంధీ వర్ధంతి:

గాంధీ మహాత్ముడు యుగ పురుషుడు: పంచాయతీరాజ్యము యుగనినాదము

స్వాతంత్ర్యము యుగావశ్యకత

శ్రీ జె. మునిస్వామి

మానవతా మహాకాశంలో మహనీయ తేజోమూర్తిగా వెలుగొందుతూ మహాత్ముడు 1948 జనవరి 30 వ తేదీ మన భౌతిక నేత్రాలకు కానరాకుండా మృత్యుమేఘాల మాటున మాయమయ్యాడు. ఒక సూర్యుడొక్క సమస్త జీవులకు కానొక్కడైనట్లే మనకు పోలికలు..... నానా విధానాన రూపగుణ పూజ్యాశ్రమాల ప్రపంచ ప్రజలచేత ఆరాధింపబడుతూ ఉన్నాడు. భారతదేశపు హద్దులలో ఈ యన జాతిపిత. జాతిపిత అన్న మాత్రముచేత తృప్తిలేదు. జాతి జీవన వియత్తలంలో ప్రకాశించే జ్యోతిః పిండము. తన వెలుగును సర్వతోముఖంగా ప్రసరింపజేసి సామాజిక సర్వావయవ సమన్వేషణకు శక్తి రూపమై వ్యాపించిన సర్వాత్ముడీ మహాత్ముడు.

ప్రపంచములో ఆయన మార్గదర్శకత్వము పొందని చోటే లేదంటే ఇందులో ఆశ్చర్య పడవలసిన అవసరం లేదు. స్వరాజ్య సంపాదనా యత్నంలో భారతీయులకు స్వాతంత్ర్య ప్రదాతగా స్థానం చేకూర్చిన వాడయితే వలస విధానము హింస, అసత్యము అని పాఠాలు చెప్పి బ్రిటిష్ సామ్రాజ్యానికి బొదార్యము నేర్పిన సాధువు కూడాను ఈ విధముగ ఉభయత్రా ఆత్మోద్ధరణకు పునాదులు వేసి సత్యాగ్రహ నేతగాను శాంతి దూతగాను ప్రపంచములో పేరు మోశారు.

దేశీయ సమస్యలలో నేమి విదేశాంగ విధానంలో నేమి గాంధీజీ చెలుగు బాటలే తన్ను ముందుకు నడుపుతూన్నట్లు నెహ్రూ పండితుడు ప్రవచిస్తే, మానవత్వానికి మెరుగులు దిద్దుతూ గ్రామ గ్రామం పదయాత్రచేసే వినోబాజీ ఇట్లే అంటారు. ఆయన గంజికి లేక ఆకటితో అలమటించే అనామక భారత గ్రామస్థుని కుటీరపు తలవాకిట ఉపాకిరణముల ముసినవ్వులతో గాంధీజీ రాట్నము తిప్పుతూ ప్రత్యక్షమవుతారు, విదేశాలనుండి ఏ ప్రముఖుడొచ్చినా రాజఘాట్ వెళ్ళి గాంధీజీ సమాధిమీద పూలమాలవేయక వెనక్కి వెళ్లడుగదా.

పంచాయతీ నవయుగంలో ప్రవేశించిన భారత ప్రజలకు గాంధీజీ నాయకత్వము కొంగు బంగారము. గ్రామస్థులాయన పేరు సంస్మరించినప్పుడు నిర్మాణ కార్యకర్తగా మహాత్ముడు ప్రత్యక్షమవుతాడు. నిర్మాణ కార్యక్రమము యీయన దృష్టిలో స్వల్పమైన విషయముగా పేర్కొనబడలేదు. గ్రామీణ స్థాయి నుంచి నిర్మాణ కార్యకర్తగా ఈయన చేసిన సేవ అపరిమితమని చెప్పవచ్చును. ఇందులో ఒక అంశము మాత్రమే రాజకీయ స్వాతంత్ర్యము సంపాదించినది. "సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించుటకు నిర్మాణ కార్యక్రమమే సత్యబద్ధమైన, అహింసాయుతమైన మార్గమని పాఠకులు గుర్తించవలెను. దాని పూర్తి సిద్ధియే సంపూర్ణ స్వాతంత్ర్యము. దేశాన్ని పునాదులనుండి అభివృద్ధి పరచుటకు రచింపబడిన నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా సఫలం చేయుటకు దేశంలోని నలభై కోట్ల ప్రజానీకము నమ్మవలెను."—గాంధీ హరిజన 1945. ఈ విధంగా 7 లక్షలపైచిలుకు పాకిస్తానుతోకూడ-గ్రామాలలో అన్నార్తులకు అమాయిక మానవ వర్గము ఆహారము ఆయన మనోనేత్రాలలో మెలగుతూ ఉండేవారు. ఆయన ఆశించే స్వరాజ్యము, ప్రవచించే శిక్షణా విధానము రచియించే ప్రణాళికలు భారత గ్రామాలను దృష్టిలో పెట్టుకొనే రూపకల్పన చేసేవాడు. అందుచేత మొదట ఈయన గ్రామ సేవకుడు అనంతరం దేశభక్తుడు అటు మీదట విశ్వ పరిధిలో శాంతిదూతగా వెలసినాడు.

"మిమ్ము నా వారసులుగా గుర్తించినాలో ఉన్న కొన్ని భావాలమీద స్పష్టపరచాలనుకుంటున్నానని" 1946 అక్టోబరు మొదటివారం గాంధీజీ శ్రీ నెహ్రూకి ఒక లేఖ వ్రాశారు.

"భారత దేశము తదనంతరము ప్రపంచమంతా కూడ నిజమైన స్వరాజ్యం అనుభవించాలంటే ప్రజలందరు గ్రామ సీమలలో నివసించడం అలవర్చుకోవాలి పట్టణ జీవితానికి ప్రాకులాడటం జరుగరాదు. ఇప్పటికుటీరాలలో నివసింపగోరాలి కాని పెద్ద పెద్ద భవనాలలో నివసించాలనే కోరిక కూడదు. కోట్ల కొలది ప్రజలు పట్టణాలలో పెద్ద పెద్ద భవనాలలో నివసిస్తూ పరస్పర శాంతితో పరిచయం సాధ్యపడదని విషయం, ఒకవేళ ఉండటమే జరిగితే పరస్పర సహకారం చేసుకోలేక పోగా అసత్యాన్ని హింసను అందరు ఆశ్రయించవలసి వస్తుంది.

సత్యము అహింసను పాటింపక మనమేమీ సాధింపజాలము సరిగదా, మానవత్వపు మనుగడకే ప్రమాదము సంభవింపగలదు.

సాధారణమైన గ్రామీణ జీవితంలోనే మనమీ సత్యాహింసలను పాటింపగలము. చరఖాద్వారానే జీవితంలో మనమీ సామాన్యతను సాధింపగలము, చరఖాలోనే ఈ రహస్యం సాంతం ఇమిడి ఉన్నది.

ప్రపంచమంతా ప్రక్కత్రోవలో పయనిస్తూందని చెప్పడానికే నేనీ వేమాత్రం జంకడంలేదు. భారత దేశమూ అదేత్రోవలో పయనించడం జరుగవచ్చును. దీప శిఖను ముసరిన మిడతలు ఒకదాని వెనుక మరొకటి వరుసగా మారణ నృత్యం హోరున చేస్తూ అన్నీ పడి అందులో చావడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాము. కాని ఇలాంటి అధోగతినుంచి భారత దేశాన్ని రక్షించడానికి నాలుగొలో కొన ఊపిరి ఉన్నంతవరకు పోరాడటం నా విద్యుక్త ధర్మం.

పట్టణ జీవితపు పటాటోపానికి, అడంబరాలకు అర్భాటాలకు స్వరాజ్యం కాదనే విషయం మనము గ్రహింపవలసి ఉన్నది. ఇంతవరకు ఎంతగానో అధికార భారం వహిస్తూ మంత్రి పదవులు నిర్వహించినవారు తమ భారాన్ని తగ్గించుకుని సామాన్య జీవితాన్ని అలవర్చుకోవాలని, గ్రామస్థుల హక్కులు గ్రామాలకిస్తూ తామే మీ భయపడనక్కరలేదని స్వరాజ్యం యొక్క సహజ పరిణామానికి మనమంతా సంతోషించాలని వేరే చెప్పనక్కర లేకుండానే ఈ లేఖ చెప్పినట్లుంటుంది.

మరొకవైపు అధికారాలను పైస్థాయినుంచి దిగుమతి చేసుకుంటూన్న పంచాయతీలు తమ భాధ్యత లేమిటో పరికించి చూచుకోవాలి. అధికార చట్టము గ్రామానికి అమరిన మాత్రానన పంచాయతీ రాజ్యము సిద్ధించబోదు అధికార పంపకమే స్వరాజ్యమను కొనేవారికి వినోబాజీ ఒక ఉదాహరణ చెప్పారు;-

"బ్రిటిష్‌వారి హయాములో వారి అధికారమనే గుండ్రాతి దెబ్బలు గ్రామస్థుల తలమీద పడుతూ ఉండేవి. రాజకీయ స్వాతంత్ర్యం లభించిన అనంతరం మనవారి చేతిమీదుగా ఇదే గుండ్రాతిదెబ్బలు గ్రామస్థుల తలమీద పడుతున్నాయి. పంచాయతీ రాజ్యం లభించిన అనంతరం స్వయంగా తమ చేతిమీదుగా ఈ గుండ్రాతి దెబ్బలు గ్రామస్థులు తిన గలరు."

కనుక చేతికి చిక్కిన గుండ్రాతితో మనం బెల్లము దంచుకొనే వివేకం నేర్చుకోవాలి. అంటే సేవా మూలముగా అధికారము పుట్టుకొని రావాలని ఇందులో అర్థం. సాధారణ జీవితము, సత్యాహింసలు, చరఖా అనగా ఖాదీ గ్రామ పరిశ్రమల రూపంలో ప్రతిఫలించాలి. స్వదేశీ వ్రతంలో తొణకిరావాలి. అప్పుడే భావనగర్‌లో నెహ్రూ చెప్పినట్లు పునాది నుంచి నిర్మాణం జరుగగలదు. శ్రీ జయప్రకాశ్ చెప్పినట్లుగా స్వరాజ్యమనే నైతిక విలువను గ్రామస్థులు అనుభవించగలరు. గాంధీజీ ప్రవచించిన విధంగా గ్రామస్థులు తమ భాగ్యాన్ని తాము నిర్మించుకోగలరు.

పంచాయతుల పునరుద్ధరణ ప్రయోగం కాంగ్రెసు సంస్థకు కొత్తది కాదు. తగిన రూపంలో ప్రయోగం జరుగనప్పుడు తిరిగి విఫలం కావచ్చును. 1931 లో యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ యీ విషయాన్ని హెచ్చరిక చేసి చెప్పినారు.

"పంచాయతీ శబ్దము పురాతనమైనది. అందమైనది. దీనితో ప్రాచీన మనే మధురభావము కూడ కలసి ఉన్నది గ్రామ ప్రజలు ఎన్నుకొన్న అయిదు మంది సభ్యులతోటి ఏర్పడిన గ్రామ సభ అని దీని అర్థము. గతంలో భారత దేశపు అసంఖ్యాక గ్రామాలలో ప్రజారాజ్యం సాగుతున్న విషయాన్ని ఈ శబ్దం తెలియపరుస్తూఉంది. ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వం తయారు చేసిన పన్నువసూలు పద్ధతి అనే క్రకచధారల క్రింద గజిబిజియై ఈ ప్రాచీన ప్రజారాజ్యం రూపు మాసిపోయింది. గ్రామాలు ఈ పన్నుభారం సహించలేకపోయాయి. తిరిగి ఇప్పుడు కాంగ్రెసువారు సివిలు క్రిమినలు నేరాల విచారణలో గ్రామ పెద్దలకు అధికారమిస్తూ ప్రాచీన పద్ధతిని ఉద్ధరించాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నం మొట్టమొదట 1921 లో చేయబడింది అయితే అది విఫలమయి పోయింది. తిరిగి ఇప్పుడు ప్రయత్నం చేయబడుతూ ఉంది. క్రమపద్ధతిలో సరైన విధానంతో శాస్త్రీయమైన విధములోనని చెప్పజాలను. ప్రయత్నం జరుగక పోతే తిరిగి విఫలం కావచ్చును.

పై విషయాన్ని బట్టి గ్రామ పంచాయతీల పునరుద్ధరణకు తగు ప్రణాళిక ఉండాలనే విషయం మనకు స్పష్టమవుతుంది. గాంధీజీ గ్రామ స్వరాజ్య నిర్మాణానికి ఆలోచించిన ప్రణాళికను శ్రీ ప్యారేలాల్ యీ కింది విధంగా వివరిస్తున్నారు.

"గాంధీజీ ఉద్దేశించిన విధంగా స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి మొదట చేయవలసిన పని నిర్మాణ కార్యకర్తలకు నూతనముగా శిక్షణ గరపడము. సమాజంలో అహింసాత్మక విప్లవం సాధించే విధానంలో నిర్మాణ సంస్థలను రూపొందించడము. రెండవది రాజ్యాంగ యంత్రము కేవలము పరిపాలకుల చేతి తంత్రముగానే ఉండిపోకుండా కాంగ్రెసు కార్యకలాపాలు ప్రజా కార్యకలాపాలుగా రూపొందగల విధానంలో నియమావళిని మార్చి యీ సంస్థకు నూతన దృక్పథం కల్పించడము. మూడవది ప్రతివారు స్వేచ్ఛాయుత స్వాతంత్ర్యాన్ని అనుభవించే విధంగా అహింసాత్మక వాతావరణం సంఘంలో నెలకొల్పడం. వికేంద్రీకరణ అహింసాత్మక విప్లవానికి ప్రథమ సాధనము కాగలదు."

నిర్మాణ కార్యక్రమంలో 18 సూత్రాలున్నాయి. ఈ పద్దెనిమిది సూత్రాలు ఒకే ఒక నిర్మాణ ప్రతిమకు పద్దెనిమిది అవయవాల వంటివి. ఏ అవయవాన్ని కూడ విడదీసి చూపరాదు విడదీసి చూచినప్పుడు వాటికి స్థానమే లేదు అందుచేత నిర్మాణ కార్యకర్తలలో హిందీ ప్రచారకులైనవారు ఖద్దరు కట్టాలి. ఖాదీ కార్యకర్తలు కుటీర పరిశ్రమలను ఆదరించాలి. అంతా కలిసి అస్పృశ్యతను పాటించాలి ఆర్థిక సమతను సాధించడానికి అంతా ప్రయత్నించాలి. సర్వ సేవాసంఘ ప్రాతినిధ్యములో నిర్మాణ కార్యకర్తలందరు ఇప్పుడిప్పుడు ఏకీకృతమై పనిచేయడము ప్రారంభించటము సంతోషింపవలసిన విషయము. పూజ్య వినోబాజీ నేతృత్వం క్రింద భూదానోద్యమం ద్వారా నిర్మాణ కార్యక్రమంలోని 18 వ సూత్రము ఆర్థిక సమతను సాధించడానికి వివిధ నిర్మాణ సంస్థలు ఏకమై సమ్మిళిత కృషి సాగిస్తున్నాయి. పంచాయతీలు ఈ సంస్థ కార్యకలాపాలను పూర్తిగా చేపట్టాలి

రాజ్యాంగ సూత్రాలు, ప్రభుత్వ విధానాలు, పార్టీలు, ఓట్లు ఇవే నేటి ప్రజాస్వామ్యంలో కనబడుతూన్న తాంత్రికమైన వ్యాపార తతంగము. ప్రజాస్వామ్యములో ప్రజలు అనుభవించవలసిన నైతిక విలువలు పంచాయతీలకు అధికారాలు దత్తం చేయడంతో ప్రారంభమవుతున్నాయి ప్రజాస్వామ్యాన్ని ప్రతి గ్రామస్థుడు ఎలా అనుభవించగలడు? అనే విషయాన్ని శ్రీ జయప్రకాశ్ "భారత రాజకీయ పరిశోధక వ్యాసాలు" అనే పుస్తకంలో విపులముగా వివరించాడు. గాంధీజీ ఆదర్శ ప్రజారాజ్యాన్ని అనేక విధాలుగా వ్యాఖ్యానించారు. స్థూలమైన కొన్ని వివరాలతో మనమీ వ్యాఖ్యను తెలుసుకుందాము. ఆయన చెప్పినట్లుగా పరిపూర్ణమైన ప్రజాస్వామ్యములో కూడు గుడ్డ కొంప విద్య ఎవ్వరికీ కొరత ఉండరాదు పెద్దపెద్ద వ్యవసాయ కేంద్రాలలో రసాయనపు ఎరువులు వేసి పండించటం కాకుండా సఘన వ్యవసాయానికి ప్రాముఖ్యమిచ్చి పశువులకు మనుషులకు పూర్తిగా పని కల్పించడము, గ్రామ పరిశ్రమలు పెంపొందించడము, ఇంటింటా రాట్నమాడించడము ప్రజా నాయకులు ప్రజా సేవకులుగా వినయ విధేయులై గుర్తించబడటము ఇవన్నీ నిజమైన ప్రజాస్వామ్య లక్షణాలుగా వారు పేర్కొన్నారు.

సంపూర్ణంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనుభవించే ప్రజా స్వామ్యంలో సాంఘిక స్వరూపం ఎలా ఉంటుందో గాంధీజీ వాస్తున్నారు.

ఇలాంటి సమాజము అసంఖ్యాక గ్రామాలతో కూడి ఉంటుంది. వ్యవస్థను బట్టి ఇవి ఒకదానిమీద ఒకటి ఉన్నట్లు కాకుండా అలలవలె ఒకదాని తరువాత మరొకటిగా ఉంటాయి. గోపుర శిఖరం పునాదిమీద ఆధారపడి నిక్కినట్లుగా వ్యక్తి జీవితం సమాజముమీద ఆధారపడి పెద్దగాదు. సముద్ర పుటలవలె వ్యక్తి జీవితాలు ఒకటి తరువాత మరొకటి ప్రత్యేక పరిధులు గలిగి ఉంటాయి. తానే వ్యక్తి వీటికి మధ్య బిందువై ఉంటాడు గ్రామము తన పొరుగు గ్రామంకోసం సర్వస్వం అర్పించడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ విధంగా తుదకు ఒక గంభీర సాగర శోభను సమాజం పొందుతుంది. ప్రతివారు తన్నుతాను ఈ సముద్రంలో అభిన్నాంగముగా గుర్తించుకుంటారు. ఎవరుకూడ మరొకరిమీద ఉద్రేకముతో ఆక్రమించడం ఇలాంటి సంఘములో జరుగబోదు.

ఏ పంచాయతీకి ఆ పంచాయతే సర్వాంగముగా సుపరిపుష్టమైనప్పుడు గాంధీజీ కలలు సఫలము కాకపోవు.

మానవత్వపుటను భూతిని పాదము ముట్టి పరికించిన మహానుభావుడు గాంధీజీ దానికి ఆయన ముక్తి అని పేరు పెట్టుకున్నాడు. ఆయన శాంతి హిమాలయ పర్వతాలలో పొందే ఏకాంత శాంతి కాదు. హోరెత్తే సముద్రములోని నీటి చుక్క పొందు శాంతి అట. పరమేశ్వరుని మీద పరిపూర్ణ విశ్వాసము సత్యాహింసల సాధన క్రమము ఈయన జన్మకు అపూర్వతను కూర్చిపెట్టాయి. సాధనకు సాధ్యానికి తేడా లేదని చిన్న విషయాలలో జాగ్రత్త గలిగి పెద్ద విషయాలను సాధించడమని, సాధారణ జీవితమునుండి అసాధారణ భావము పొందడమని, దుర్గుణాలను నిరాకరించాలి గాని దుర్జనుని నిరాకరించరాదని మొదలయినవి ఈయన జాతికి అందించిన దివ్యమైన మంత్రాలు.

సంఘాన్ని గురించి ఎంత తపించారో వ్యక్తిని గురించి ఈయన అంతే పరితపించారు. వ్యక్తి బాగుపడినప్పుడే సంఘము బాగుపడుతుందని ఈయన ప్రబలమైన విశ్వాసము. వ్యక్తి సంఘము వేరుకావని ఈయన భావము. అహింసా, సత్య, అస్తేయ, బ్రహ్మచర్య, అసంగ్రహ, శరీ[illegible] అస్వాద, సర్వత్ర భయ[illegible] సర్వ ధర్మ సమానత్వ, స్వదేశీ, స్పర్శ భావన, అనే ఏకాదశ సూత్రాలను ప్రతాలుగా ఏర్పరచి ఈ పట్టాలమీద వ్యక్తి యొక్క జీవిత శకటం నడువాలన్నాడు. ప్రతి నిత్యము భగవత్ప్రార్థన ఆత్మోద్ధరణకు అవసరమన్నారు.

జాతి పితగా గుర్తింపబడిన మహాత్మా గాంధీగారు అనవసరమైన పని ఏదీ చేయలేదు. అవసరమైన విషయం ఏదీ చెప్పలేదు. ఆయన ప్రాసిన ఆత్మకథ తదితర సాహిత్యము చదువక ఈ యుగంలో మానవుడుగా బ్రతకడానికి హక్కు లేదనేవారు ఉన్నారు. నిజంగా గాంధీ మహాత్ముడు యుగపురుషుడు. పంచాయతీ రాజ్యము యుగ నినాదము. స్వాతంత్ర్యము యుగావశ్యకత, అన్నీ కలిసి సర్వోదయానికి అనుగుణాటను తీర్చుతున్నాయి. మానవ శాఖం పథంలో మహత్తర లక్ష్య సాధనకు అఖండ యాత్రికులముగా మనమీ మహాదీయుని స్మరించి తరింతుముగాక.

—

12 దేశాలను కలిపే అంతర్జాతీయ రహదారి

ఈ కేఫ్ ఆధ్వర్యాన పథకం

న్యూయార్క్, జనవరి 29

అన్ని రకాల వాతావరణాలకు తట్టుకొనే అంతర్జాతీయ రహదారి నిర్మాణ పథకాలు చురుకుగా సాగుతున్నవి ఈ రహదారి పూర్తి అయినప్పుడు సైగాన్, సింగపూర్‌ల నుంచి అంకారా, ఇస్తాంబుల్ నగరాల మీదుగా ఐరోపా దేశాల నగరాలకు కారులో ప్రయాణం చేయవచ్చును.

సమితి శాలూకు సాంకేతిక సహాయ నిపుణులూ, ఈ కేఫ్ (ఆసియా, దూరప్రాచ్య, ఆర్థిక కమిషన్) ఈ పథకానికి తోడ్పడుతున్నారు. ఈ రహదారి ఈ దేశాల మధ్య వ్యాపారం పెరగటానికి, ఎక్కువమంది యాత్రలు చేయడానికి, ఈ దేశాలు ఆర్థికాభివృద్ధి సాధించటానికి ప్రోత్సాహం కల్గిస్తుందని ఆశించబడుతున్నది. ఈ రహదారి ఇండియా, సిలోన్, నేపాలు, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాను, ఇరాన్, బర్మా, కాంబోడియా, మలయా ఫెడరేషన్, లావోస్, తాయిలాండ్, దక్షిణ వీట్నామ్ దేశాలను కలుపుతుంది. పూర్వకాలంలో ఒంటెలమీద వ్యాపారం జరిగిన దారివంటిదీ కొత్త రహదారి. ఈ దేశాలలో ఇప్పటికే ఉన్న రోడ్లను కలుపుతూ ఒక రహదారిని ఏర్పాటు చేయటం ఈ పథక ఉద్దేశ్యం.

ఈ రహదారికి కలిసే ముఖ్యరోడ్లు ఆయా దేశాల రాజధాని నగరాలను కలిపేవిగా ఉండాలని ఈ నిపుణులు అంగీకరించారు. కాగా మిగతా లింకురోడ్లు దేశంలోని ఇతర ముఖ్య నగరాల రేవులను విమానాశ్రయాలను కలిపేవిగా ఉండాలనుకున్నారు.

రోడ్లకు బ్రిడ్జిలకు అంతర్జాతీయ ప్రమాణాలను ఏర్పాటు చేశారు. ఈ రహదారి 3-5 సంవత్సరాల మధ్య కాలంలో పూర్తి కావచ్చునని. అయితే దీనికి కావలసినంత పెట్టుబడి సమకూర్చుకోవటం వంటి సమస్యలు ఇంకా ఉన్నవని తెలుస్తున్నది.

మాస్టర్ తారాసింగ్‌పై ఆరోపణ

విచారణ జరిపించి ఎదుర్కొనగ సిద్ధమేనని ప్రకటన

అంబాలా, జన 29

పాకిస్తాన్ లేక ఏ ఇతరదేశంతో నైనా తాము సంబంధాన్ని కల్గిఉన్నామని చేయబడే ఆరోపణపై ఉన్నత స్థాయి విచారణను జరిపించ వచ్చునని మాస్టర్ తారాసింగ్ నిన్న ప్రకటించారు

ఈమధ్య అకాలీలు సాగించిన ఉద్యమంలో వారిపై ఈ మిషతోదమన చర్యలు తీసుకోబడినాయని పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్యమంత్రి తమపై చేస్తున్న ఈ ఆరోపణలో ఏ మాత్రం సత్యం లేదని తెలిపారు.

—

కాంగో అంతర్యుద్ధ స్థితి

ఈక్వెడార్ రాష్ట్రంలో ఉభయ బలాల ఘర్షణ

లియోపాల్డువిల్లి, జన 29

కాంగో సమస్యపై యు. ఎస్. తనవినాధాన్ని నిమిత్తించుకోనేందుకు ఇక్కడి యు. ఎస్. రాయబారి వాషింగ్‌టన్‌కు పిలువబడినాడు.

ఉత్తర కటాంగాలో ప్రవేశించిన లుముంబా అనుకూల దళాలు ఎదుర్కొనేందుకు 800 మంది బెల్జియం మరియు పశ్చిమ జర్మన్ సైనికుల కట్టాంగా అధికారులు సమాయత్తం చేస్తున్నారు.

700 మంది లుముంబా అనుకూల సైనికులు ఈక్వెడార్ రాష్ట్రంలోని బుంగాపై దాడిచేస్తున్నారని అక్కడి మొబుటు సైనికులు అదనపు సహాయానికై లియోపాల్డువిల్లికి కబురంపారని తెలుస్తున్నది.

—

భారతదేశంలో యుగోస్లావ్ వాణిజ్య సంప్రదింపులు

బెల్‌గ్రేడ్, జన29.

ఇండియా-పాకిస్తాన్‌లలో వాణిజ్య సంప్రదింపుల జరుపుటకై యుగోస్లావ్ ఆర్థిక ప్రతినిధివర్గం వచ్చే శుక్రవారం ఇక్కడినుండి బయలుదేరుతున్నది. ఈ ప్రతినిధివర్గంలో 3 మంది సభ్యులుంటారు. వీరుభారతదేశానికి పారిశ్రామిక మరియు విద్యుచ్ఛక్తి యంత్రసామగ్రి సరఫరాచేయడానికై సంప్రదిస్తారు.

[illegible]

తాండూరు తాలూకా పంచాయత్ కమిటీలు

పదింటికి పోటీలేకుండ కాంగ్రెస్ వారి ఎన్నిక

తాండూరు, జన 29

హైదరాబాదు జిల్లా, తాండూరు తాలూకా యందలి 10 గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు సభ్యులే పోటీలేకుండ ఎన్నికైనారు. ఇంతవరకు ప్రకటించబడినట్లు మాసములోనే తాలూకాలోని 16 పాత పంచాయతీ కమిటీలకు ఎన్నికలు జరుగవలసి యుండెను. తాండూరు పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ కె. మానిక్ రావు, అతని సహచరుల కృషి ఫలితంగా పై 10 గ్రామాలందు ఏకగ్రీవ ఎన్నికజరిగినది. మిగాతా పంచాయత్‌కమిటీలకు కాంగ్రెస్ వారిలోనే రెండుకక్షులుపర్వడి పోటీలు జరిగినవి అయితే ఒక కక్షుమాత్రం అన్నిటిలో చిత్తుగా ఓడింప బడినది.

—

కాంబోడియా నూతన మంత్రి వర్గము

ఫెన్ననౌత్ ప్రధానిగా యువరాజునోరోదంచే ప్రకటన

ఫ్నాంపెన్, జన 29

ఫ్రాంస్‌లో కాంబోడియా రాయబారిగా నున్న ఫెన్ననౌత్ ప్రధాన మంత్రిగా కాంబోడియా రాజ్యాధినేత యువరాజు నోరోడోం నూతన మంత్రి వర్గమును ప్రకటించాడు.

ప్రధాన నాయకులందరు అధికారమును స్వీకరించుటకు నిరాకరించగా 10గురు మంత్రులతోను, 5గురు కార్యదర్శులతోను పై మంత్రి వర్గము నిర్మింప బడినది.

పొరుగు రాజ్యాలయందు ముఖ్యముగాలావోస్‌నందు ఉన్న పరిస్థితుల దృష్ట్యా కాంబోడియా నేషనల్ అసెంబ్లీ యువరాజు నోరోడోంకు మొదట పూర్తి ప్రభుత్వాధికారాలను దత్తం చేసింది అట్టి అధికారాలను వినియోగించుకొని ఆయన ప్రస్తుత మంత్రి వర్గమును నిర్మించారు.

జంట నగరాలయందు రిపబ్లిక్ ఉత్సవాలు

రైల్వే రిక్రియేషన్ క్లబ్

భారత రిపబ్లిక్ 11 వ వార్షికోత్సవాలు యీ నెల 26 న యిక్కడ రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో జరుగాయి. పతాకావిష్కరణ జండా వందనము నిబ్బంది పెరేడు యీ సందర్భములో నిర్వహించబడ్డాయి. రైల్వేడివిజనల్ సూపర్నెంట్ రఫీ హైదరీ త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించారు. సూపరింటెంటు రఫీ హైదరీ అసిస్టెంట్ రక్షణాధికారి శ్రీ డి. ఆర్. ఖన్నా నిబ్బంది జరిపిన విన్యాసప్రదర్శనాలను పరిశీలించి వందన స్వీకారం చేశారు రాత్రి సికింద్రాబాదు, కాచిగూడా రైల్వే స్టేషన్ భవనాలు ఆకర్షణీయముగా విద్యుద్దీపాలతో అలంకరించబడ్డాయి. హైద్రాబాద్ ప్రముఖులకారాకుడు జనాబ్ శ్యాద్రీ రాగి అజీజ్ అహ్మద్ ఖాన్ వరాసీ రైల్వే యిన్‌స్టిట్యూట్‌లో గానకచేరిచేశారు.

అభ్యుదయ యువకసమితి

అడిగమెట్ బస్తీ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ వి. శంకరయ్య ఉదయముపతాకమును ఎగురవేసి యుండా వందనము గావించిరి. అభ్యుదయ యువకసమితి అధ్యక్షులు పి. ఎం. నరసింహ, వి. శంకరయ్య సంఘము (రాముబు) గండయ్య, సత్తయ్యప్రసంగించారు. తరువాత సత్తయ్య అధ్యక్షతన ఆటల పోటీలు నిర్వహించ బడినాయి. సాయంత్రం అభ్యుదయ యువక సమితి ద్వితీయ వార్షికోత్సవమునకు కె. కె. షరీఫు అధ్యక్షత వహించి బహుమతి ప్రదానము గావించారు. యువకులందరు కట్టుగా కలిసి పనిచేయవలయునని షరీఫ్ తో రారు. తరువాత "బదలా" అను నాటకము ప్రదర్శించారు.

ప్రాగాటూల్స్

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఆవరణలో సంస్థ యజమానులు, నిబ్బంది యాజమాన్యాన రిపబ్లిక్ వార్షికోత్సవాలు, సంస్థకుచెందిన వృద్ధకార్మికుడు శ్రీ జి మల్లయ్య జాతీయ గీతాలాపన చేస్తుండగా పతాకాన్ని ఆవిష్కరించటంతో పారంభమయ్యాయి జనరల్ మేనేజరు శ్రీ వి. వెంకట్ రామన్ సభలో చేసిన ప్రసంగములో ప్రజాస్వామ్యంయొక్క ఆశయాలను వివరించారు. 12 శాతల ప్రజాధనం యీ సంస్థకు వినియోగించ బడిందని అది అంతా కార్మికుల మీద వుండే విశ్వాసం మీదనే జరిగిందనీ, యీసంస్థ పేరు ప్రతిష్ఠలు యీ నగరంవరకే పరిమితం కావనీ, మొత్తం రాష్ట్రమునకే చెందుతాయనీ, క్రమేణా దేశవ్యాప్తముగా వీటి ప్రభావం విస్తరించే అవకాశమున్నదని ఆయన అన్నారు పాలకులతో పాటు కార్మికులు కూడ యిక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి భాగస్వాములుకావాలని శ్రీ వెంకట్ రామన్ సలహా యిచ్చారు.

హైద్రాబాదు మాజీ మేయర్, ఎ. ఐ. సి. సి. సభ్యులు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం సికింద్రాబాదు మున్సిపల్ నిబ్బంది సంఘ కార్యాలయం పారిశ్రామిక సహకార సంస్థల ఫెడరేషన్‌లఆవరణలో జాతీయజండా ఎగురవేశారు

పాతమల్లెపల్లిలో

రిపబ్లిక్ దినోత్సవసందర్భమున జగత్ నవయువక పాఠశాల ఆధ్వర్యమున స్థానిక కౌన్సిలర్ శ్రీ డి. ద్వారకాదాస్ పతాకావిష్కరణచేశారు తత్పశ్చాతఆయన ఉపన్యసించారు.

అనంతరం పిల్లలకుమిఠాయి పంచిపెట్టబడినది. ఉదయము శ్రీజి మహేశ్వర్ అధ్యక్షతలోఆటలపోటీలుజరిగినవి పోటీల క్యాప్టన్ మహ్మద్ మహ్మూద్ శ్రీ వి. సత్యనారాయణ, భగవాన్ దాస్, శామ్‌రావు, లక్ష్మణ్ రావు, జగన్నాథ్‌రావు, రాంలింగంగారలు పోటీలో పాల్గొని అతిఉత్సాహంతో పోటీలు నిర్వహించారు సాయంత్రం పోటీలలోగెలుపొందినవారికి మహేశ్వర్, కార్యదర్శివి. పెంటయ్య బహుమతులు పంచిపెట్టిరి. తదుపరి అల్పాహారవిందు జరిగింది

నాంపల్లిలో

నాంపల్లి ప్రాంతానికి చెందిన రెడ్ హిల్స్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జరిగిన సభకు ప్రముఖ సాంఘిక సేవకురాలు శ్రీమతి శాదేవల్లి సుబ్బలక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. దీనికి ముందు ఆమె పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. బాలికలకు మిఠాయి బహూకరింపబడినది విద్యార్థినులచే సాంస్కృతిక వైజ్ఞానిక ప్రదర్శనములు నిర్వహించబడినవి విద్యాసంస్థలో జరిగిన సభలో శ్రీ కొమ్మవరపు సుబ్బారావు రిపబ్లిక్ దినోత్సవ ప్రాధాన్యమును గురించి,జండాప్రాముఖ్యమునుగురించి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయి వందన సమర్పణ చేశారు.

ఈ సభకు ముందు మునిసిపల్ పార్కులో మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పక్షాల ఆధ్వర్యాన జరిగిన పతాకావిష్కరణ సభలో కూడ విద్యార్థినులు పాల్గొన్నారు. అక్కడ శాసన సభ్యురాలు శ్రీమతి రోడా మిస్త్రీ ఆయా ప్రాంతాలలో జండా ప్రతిష్ఠ చేశారు.

మజ్లిస్ సంస్థ

మజ్లిస్ యిత్తెహాద్ ముస్లిమిన్ సంస్థ యాజమాన్యానజాతీయజండాల ప్రతిష్ఠాపన బహిరంగసభలు వివిధప్రాంతాలలో జరిగాయి.

సంస్థ అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ వహీద్ ఆవాసీ చేసిన ప్రసంగంలో ముస్లింలు దేశంపట్ల విధేయతను ప్రదర్శిస్తున్నారని అవసరమైతే దేశసంరక్షణ విషయంలో యితరకులాలవారితో భుజంభుజంకలిపి దేశాన్ని పరిరక్షించుకోడానికి సంసిద్ధులై వున్నారని వీరిపై కాంగ్రెస్ తదితర రాజకీయ వర్గాలవారికి కలిగిన సందేహాలను నివృత్తిచేసుకోవలసిందనివిజ్ఞప్తిచేశారు

తర్వాత సంస్థ కార్యదర్శి ఖ్వాజా నజీముద్దీన్ ముస్లింల సమస్యలను పరిష్కరించేందుకు ఒక సంఘము నియమించబడాలని అన్నారు.

సుల్తాన్‌సలాలుద్దీన్ తదితరముస్లిం ప్రముఖులు సభలో

6 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు: 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
శ్రీసుందర్ - ఖమ్మం
హనుమాన్ - లాయ్ చూర్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix.)

నేటి నుండి ఫిబ్రవరి 2 వ తేదీవరకు
ప్రతిరోజు 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీలు.
ఉమా సుందరి
తా: ఎన్. టి. రామారావు,
శ్రీరంజని, రేలంగి,

సంబ్రల రైల్వే
ఈ దిగువ పనికి 15-2-1961వ తేది 18-00 గంటలలోగా నిర్ణీత ఫారములపై టెండర్లు స్వీకరింపబడుతవి.

	పనికయ్యే అజ్జాయింపుఖర్చు	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు మనీ
లాలాగూడా ఆస్పత్రి- అనుబంధ సౌకర్యాలతో సహా 10 ఐసోలేషన్ వడకలపర్పాటు (భవననిర్మాణము)	58,210/-	1500/-

పనిప్రారంభించుటకు ఉత్తర్వు అందిన తేదీలగాయతు 5 నెలలలోగా నిర్మాణమును పూర్తిచేయవలెను.
మిగతా వివరములు మరియు రు. 2 ఖరీదు చేసే టెండర్ ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎన్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదునుండి పొందవచ్చును.

నేటి రాత్రి నేటి రాత్రి
ఆర్. ఆర్. పిక్చర్స్:
* ఇంటికి దీపం ఇల్లాలే *
(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి. గిరిజ, మాలతి, రమణారెడ్డి, కన్నాంబ, నాగయ్య.
సాగర్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
రామా-వరంగల్.
(Trupix) —విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

16 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్స్:
కనకదుర్గ పూజా మహిమ
జగత్-సైదాబాద్ అమర్ టాకీస్-చిల్కలగూడ
ఆటలు: 6-00 మరియు 9-3 .
8 వ వారము
ప్రభాత్-నిజామాబాద్. కృష్ణా-సూర్యాపేట్.
మరియు భవానీ టాకీస్-భువనగిరి.
—పూర్ణా విడుదల,

11 వ సంయుక్త వారము!
ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్: మా బాబు (తెలుగు)
రాహత్-ముషీరాబాదు. విజయలక్ష్మి-అమీర్ పేట
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
మరియు శాయిటాకీస్-బొల్లారం.
(Nima) —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

రాష్ట్ర మంతటా రిపబ్లిక్ ఉత్సవాలు

హైదరాబాద్, జనవరి 29

భారతరిపబ్లిక్ దినోత్సవాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నలుగడలా వాడ వాడలా అత్యుత్సాహంతో జరిగాయి. మావిలేఖరులు ఆయా ప్రదేశాలనుండి పంపిన వార్తలను క్లుప్తముగా దిగువ నిస్తున్నాం—సం॥)

యాదగిరిపల్లె

స్థానిక జిల్లా పరిషదున్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులును, ఉపాధ్యాయులును, పౌరులును రిపబ్లిక్ దినోత్సవము అత్యంతోత్సాహముతో జరుపుకొనిరి. సుమారు మూడువందల మందితో ప్రభాతఫేరి జరిగినది. పంచాయతీబోర్డు ముందును, నృసింహ దేవస్థానమునందును, పోలీసు ఔట్ పోస్టు ముందును పతాకావిష్కరణ జరిగినది. ఆలేరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మీనర్సయ్య పంచాయతీబోర్డు ముందు పతాకావిష్కరణము గావించిరి. పాఠశాలా బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహింపబడినవి. రాత్రి బహిరంగసభ శ్రీ నరసయ్య అధ్యక్షతను జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ నాంచారయ్య స్వాగతము చెప్పిరి. సభానంతరము ఆటల పోటీలందు గెలిచిన బాలబాలికలకు బహుమతి ప్రదానము జరిగినది. నిమ్మట సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి.

దేవరకొండ

దేవరకొండ హైస్కూలు విద్యార్థులు ప్రభాతఫేరి నినాదములతో ఊరేగింపు జరిపిరి. కాంగ్రెస్ ఆఫీసు పైన శ్రీగోపాల్ రెడ్డి, కొం॥ సూర్యకుటింగ్ సొసైటీపైన శ్రీ కొండల్ రావు జండావందనం జరిపిన తర్వాత శ్రీ కొండలురావు అధ్యక్షతన సభ జరుపబడినది. అందులో శ్రీ లక్ష్మారెడ్డి ఇండియాలో అభివృద్ధి కార్యక్రమాలు తెల్పిరి. తర్వాత తహశీలు ఆఫీస్- అదాలతు మున్సఫీ-మున్సిపాల్టీ, దవాఖాన, డెవలప్‌మెంటు ఆఫీస్, బస్ డిపో, ఇంగ్లాతు, ఆబ్కారీ, గాంధీపార్క్, నెహ్రూగంజ్, పోలీస్ ఆఫీస్, చేనేత సహకార సంఘం మొదలగు వాటివద్ద జండా వందనము జరుపబడెను. తాలూకా గ్రామాదులలో స్కూల్ విద్యార్థులు, ప్రజలు చాలా ఉత్సాహముతో జండా వందనం జరిపిరి. సాయంత్రం హైస్కూలు మైదానంలో, క్లబ్బు మైదానంలో బహిరంగ సభలు జరుపబడినవి. ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచబడెను.

వెల్లుట్ల

26 జనవరినాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయులు, బాలుర ఊరేగింపు జరిగిన అనంతరం జండావందనము బాలురకు మిఠాయిలు పంచిపెట్టుట జరిగినది. మధ్యాహ్నము బాలురకు ఆటల పోటీలు పెట్టి వారికి బహుమతులు యివ్వనైనది. రెవిన్యూ ఇన్స్పెక్టర్ (లాలుద్దీన్ (వి. ఎన్. డబ్ల్యు), ఎన్. కిషన్ రావు పట్వారీ పంచాయతి సభ్యులు, ప్రధాన ఉపాధ్యాయుడు ఎ. లక్ష్మీనర్సయ్య, సహాయోపాధ్యాయుడు శంకరయ్య తదితరులంతా యీ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడినారు.

మల్లారం

సర్పంచ్ నిలేజి లెవల్ వర్కరు శ్రీ బి. బాలయ్య (ప్ర.ఉ), సహాయోపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు ఊరేగింపు జరిపిన అనంతరం శ్రీ హనుమాన్ మందిరము ఆవరణలో జండావందనము జరిగినది. పాఠశాలవద్దగూడ పతాక వందనము చేయబడి పాఠశాల ఆవరణలోనే శ్రీ బి. బాలయ్య (ప్ర.ఉ) అధ్యక్షతన సభ జరిగినది. ప్రజా రాజ్యము పరిఢిల్లాలనిన ప్రజలు నీతిపరులై నిత్య కృత్యములలో సత్యసంధులై మెలిగి ప్రజా రాజ్యము అతి అమోఘముగా జరుగునని పేర్కొనబడెను. విద్యార్థులకు ఆటల పోటీలు జరుపబడెను. గంగాగౌడు (సర్పంచ్)చే బహుమతులు పంచిపెట్టబడెను. విద్యార్థులకు జిలేబిలు, పిప్పరుమెంట్లు, వేరుశనగ పండ్లు కూడా పంచిపెట్టబడెను.

రామేశ్వరము బండ

పటాన్‌చెర్వు జిల్లాలో గల రామేశ్వరము బండ అను గ్రామములో పుష్పాలంకరించి ప్రభాత ఫేరి జరిగినది. దీనిలో గ్రామాధికారి శ్రీ వెంకట రెడ్డి, గ్రామ పట్వారి యగు శ్రీ రాజయ్య పంతులు ప్రధానోపాధ్యాయుడు బి. రాములు, బడిపిల్లలు, గ్రామస్థులు పాల్గొనిరి. జండా వందనము శ్రీ రాజయ్య పంతులు చేసి గావించబడి బాలురకు మిఠాయి మరియు పంచబడెను. బాలబాలికలకు గ్రామస్థులకు ఆట పోటీలు జరుపబడినవి. ఆటలలో గెలుపొందిన వారికి రాజయ్యగారిచే బహుమతులు పంచబడెను. గ్రామస్థులందరికి అల్పాహారం ఇవ్వబడినది.

సిద్దిపేట

రిపబ్లిక్ డే సందర్భముగా సిద్దిపేట ప్రభుత్వ గ్రంథాలయం ఆవరణలో జండా వందనము పతాకారోహణ జరుపబడినది. బాలురచే జాతీయగీతము పాడబడినది. బాలురకు మిఠాయి పంచుటతో కార్యక్రమము ముగిసినది.

జంగంపల్లి

జంగంపల్లి బోధనాభ్యసనపాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ నెల తేది 20 నుండి 26 వరకు బేసిక్ విద్యా సప్తాహమును జరుపుకొన్నారు. పండ్రెండవ భారత ప్రజాస్వామ్య దినోత్సవమును గూడ కూడ విజయవంతముగా జరుపుకొన్నారు. ఈసందర్భములో పాఠశాల పంచాయతీ కార్యాలయ భవనము నందు పతాకావిష్కరణ గావింపబడెను. విద్యార్థులు దినమంతయు ఆటల పోటీలలోను, రాత్రి నాటక ప్రదర్శనములలోను పాల్గొనిరి. ఈ కార్యక్రమము శ్రీ బంగారు నారాయణాచార్యుల (ప్రధానోపాధ్యాయులు) ఆధ్వర్యమున జరిగినది. శ్రీ దేమె లచ్చిరెడ్డి (సర్పంచ్) ఆటల పోటీలలోను, సాంస్కృతిక కార్యక్రమములలోను గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టిరి.

విజయపురి

నాగార్జున సాగరోన్నత పాఠశాలలో జనవరి 26వ తేది ఉదయం జాతీయ పతాకమును శ్రీ సాగు సత్యనారాయణ ఆవిష్కరించిరి. సభాధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తెలికి వెర్ల సూర్యప్రకాశం తమ ఉపన్యాసములో ప్రజలు నెహ్రూ ప్రభుత్వమును బలపరచవలెనని చెప్పిరి. శ్రీ చింతలపాటి శివశంకరం పంచవర్ష ప్రణాళికల ప్రాముఖ్యమును వివరించిరి. చి॥ టి. యల్, యస్. మూర్తి ఉపన్యసించెను. పాఠశాల రిపబ్లిక్ పార్లమెంటు సమావేశము సాంఘిక శాస్త్రోపాధ్యాయులు శ్రీ పరుచూరి అంజనేయాచార్యుల పర్యవేక్షణ క్రింద జరిగెను. "నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టుట" బిల్లు క్లాజువారి సమూనా పార్లమెంటు చర్చించి చట్టముచేసినది. చతుర్వేదుల లక్ష్మీనరసింహశాస్త్రి వందన సమర్పణతో కార్యక్రమము జయజయధ్వనుల మధ్య ముగిసినది.

మంచిర్యాలలో

నేటిదినం 26 జనవరి రిపబ్లిక్ డే హైస్కూల్ విద్యార్థుల ప్రభాత్ ఫేరీచే ప్రారంభింపబడి జండావందనాలు, గోసేవామండలిలోను, గాంధీపార్కులో శ్రీ గుండా రాములు మండల కాంగ్రెస్ కమిటి కార్యదర్శిగారు గాంధీచౌకులో శ్రీ భద్రి నారాయణ శర్మగారు, మండలకాంగ్రెస్ ఆఫీసులో శ్రీ యం. అర్జునరావుగారు, పి.సి.సి. కార్యదర్శి టౌన్ మున్సిపల్ ఆఫీసులో శ్రీ ఎస్.ఎల్. కాంతంగారు మున్సిపల్ కమిటీ అధ్యక్షులు, కావు సంఘ ఆఫీసులో జి.ఎం.బి. నర్సయ్య గార్లచే జరుపబడెను. మరియు సిమ్మెంటు కాలని ఐ.ఎన్.టి.యు.సి. ఆఫీసులోను, పోలీసుస్టేషనులోను, కమర్షియల్ టాక్సు ఆఫీసులోను డి.ఎఫ్.ఓ. ఆఫీసుల్లో కూడ జండావందనములు జరుపబడెను. టౌన్ మున్సిపల్ ఆఫీసులో బీదలకు, బీదవిద్యార్థులకు బట్టలు దానంచేయబడెను. శ్రీగుండా రాములుగారు ఉపన్యసించిరి. పాత మంచిర్యాలలో కూడా శ్రీ కె. వి. రమణయ్యగారిచేజండావందనోత్సవం జరుపబడి రిపబ్లిక్ డే ఉత్సవ ప్రాశస్త్యాన్ని గురించి వుపన్యసించిరి.

మధ్యాహ్నం, 1గంటనుండి మున్సిపాలిటీచే ఆటలపోటీలు నిర్వహింపబడినవి. సాంస్కృతిక కార్యక్రమాలు [illegible] జరుపబడినవి. మంచిర్యాల నాటకకళాసమితి [illegible] బాలబాలికలచే పాటలు మరి[illegible] దే కళాసమితికిచెందినవారిచేదంతవేచాంత నాటకము ప్రదర్శింపబడి, తదుపరి ఆటలపోటీలల్లో సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచారు.

సర్దార్ నగర్ లో

ప్రజాస్వామిక దినోత్సవము జిల్లా పరిషత్ మాధ్యమికపాఠశాల సర్దార్ నగర్ చేవెళ్ళ తాలూకా యందు కార్యక్రమము వేకువఝామున 5గం. లకు ప్రభాతఫేరితో ప్రారంభింపబడినది.

ఉదయము 8 గం.లకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె.పర్శవేది జాతీయ పతాకమును యెగురవేసెను.

ప్రజాస్వామికయుగములో భారత పౌరుని హక్కులను, విధులను, విద్యార్థుల బాధ్యతలనుగూర్చి శ్రీ కె. పర్శవేది, శ్రీ జె. శంకర్ రావు (సహాయోపాధ్యాయుడు), శ్రీ బి. లక్ష్మీనారాయణ (విద్యాకమిటీఅధ్యక్షుడు) ఉపన్యసించిరి. విమ్మట విద్యార్థులకు మిఠాయి పంచబడెను.

10 గం.లనుండి ఒంటిగంటవరకు విద్యార్థుల ఆటలపోటీలు శ్రీ ఎం. గోపాల్ రెడ్డి (సర్పంచ్ గ్రామపంచాయతి కక్కులూరు) అధ్యక్షతన జరుపబడినవి.

సాయంకాలము 7 గం. 30 ని.ల వరకు బాలురచే "గురుదక్షిణ" బాలికలచే "అలీబాబా నలుబదిదొంగలు" అను నాటకాలు ప్రదర్శింపబడెను.

వివిధరంగములలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కె. అనంతంగుప్త (మండల్ కాంగ్రెస్ సభ్యుడు)చే బహుమతులు ప్రదానముచేయబడినవి.

నల్గొండలో

నల్గొండలో రిపబ్లిక్ దినోత్సవం భారీ ఎత్తున జరుపబడింది. ఇక్కడ జరిగిన పెరేడ్‌లో యన్. సి. సి. స్కౌట్లు, గైడ్లు, పోలీసుశాఖ సిబ్బంది పాల్గొన్నవి. జిల్లాకలెక్టర్ అల్లీయార్ ఖాన్ వీరి వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ మైదానం వద్ద వదనం స్వీకరించడానికి వచ్చిన కలెక్టర్ కుపోలీస్ సూపరింటెండెంట్ స్వాగతంచెప్పారు. పెరేడ్ వందనస్వీకారంచేసిన తర్వాత అల్లీయార్ ఖాన్ సభలో ప్రసంగించారు.

తర్వాత శ్రీ టి. వి. సీతారామారావు, శ్రీ బి. వి ఆర్. నరసింహారావు, ప్రభృతులు మాట్లాడారు.

పట్టణంలో బీదలకు అన్నదానం, క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగినవి. రాత్రి ఊరిలోని తమయిండ్లకు పౌరులు దీపాలంకరణ చేశారు.

నర్సారావు పేటలో

స్థానిక స్పెషల్ మునిసిపల్ తిలక్ సీనియర్ బేసిక్ స్కూలులో బేసిక్ విద్యావార ముగింపు దినోత్సవము, రిపబ్లిక్ దినోత్సవము జనవరి 25, 26 తేదీలలో అతి వైభవముగ జరిగినవి ఈ సందర్భమున ఆటలపోటీలు, సూత్రయజ్ఞము, జరుపబడినవి.

బేసిక్ విద్యా సప్తాహ ముగింపు ఉత్సవ సందర్భముగా 25 ఉదయము స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఐ. రంగనాయకులుచే జాతీయపతాక ఆవిష్కరణ జరిగెను. బాలభటులచే పెరేడు జరుపబడెను, మునిసిపల్ కమీషనర్ శ్రీ కె. సత్యనారాయణ చౌదరి వందనస్వీకారము చేశారు 200 మంది విద్యార్థులచే ఒకే సమయమున సూత్రయజ్ఞము గావింపబడెను తరగతుల పరిశుభ్రత, అలంకరణను గమనించి బహుమతులు నిర్ణయింపబడెను.

మర్నాడు ఉదయం 8 గం॥ లకు ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. కాశీరామారావు జాతీయ పతాక నెగురవేసిరి. పిమ్మట అధ్యక్షతన సాయంత్రం బహిరంగసభ జరిగెను. ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులకై సొమ్మును కాశీరామారావు విరాళముగా యిచ్చారు. స్కూలుఉపాధ్యాయులందరును బేసిక్ విద్య, రిపబ్లిక్‌లను గూర్చి ఉపన్యసించిరి. నృత్య నాటికా ప్రదర్శనములు జరిగెను గరల్ మిడిల్ స్కూలు ప్రధానోపాధ్యాయ రాజేశ్వరమ్మ బహుమతులు పంచిరి.

మేడ్చల్ లో

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో యిక్కడ ప్రభాత ఫేరీలు పిల్లల ఆటల పోటీలు ఉదయం నిర్వహించ బడినవి. సాయంత్రం వైజ్ఞానిక సాంస్కృతిక ప్రదర్శనాలు నిర్వహించబడినవి.

ప్రాథమిక విద్యాశిక్షణ పాఠశాలలోప్రాథమికవిద్యావారముగింపు కార్యక్రమంగా యీ నెల 23 న బేసిక్ విద్య అనేఅంశంపై గోష్ఠి యేర్పాటు చేయబడింది. బేసిక్ విద్యాశిక్షణ సంస్థ ప్రధాన అధ్యాపకులు శ్రీ పి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు. అనంతరం సామాజిక విందు జరిగింది.

తహసీల్ కార్యాలయములో జాతీయ జండాను తహసీల్దార్ శ్రీ డి. వి. ప్రసాద్ ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు [illegible] పంచాయతి [illegible] సి. వెంకట రామారెడ్డి అధ్యక్షత వహించి యీ క్రింది పోటీలల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

ధాన్యం పండించటములో ప్రథముడుగా ఎన్నికయిన శ్రీ మోహన్ రెడ్డికి బహుమతి లభించింది. కంపల్సరీ స్కీం రోలింగ్ కప్ సెంట్రల్ స్కూలుకు చెందిన మచ్చా బొల్లారముకు దక్కింది.

తాండూరులో

హైదరాబాదు జిల్లా తాండూరు తాలూకాలోని మైల్వార్ దామచర్ల కొత్తాల్ పూర్ లోనూ యింకా వివిధ గ్రామాలలోను ప్రభాతఫేరీలు జండా ప్రతిష్ఠాపనలు, సభలు జరిగాయి.

కొత్తాల్ పూర్ లో గ్రామ పటేల్ శ్రీ నారాయణరెడ్డి దామచర్లలో శ్రీ ముస్సె బసప్ప జాతీయ జండాల నెగురవేశారు.

స్థానిక విద్య, పంచాయతీ, సహకార సంస్థలకు చెందిన భవనాలపై పతాకావిష్కరణ జరిగింది.

సభలలో ప్రముఖులు మాట్లాడిన తర్వాత పిల్లలకు మిఠాయి పంచబడింది.

నిర్మలలో

ఆదిలాబాద్ జిల్లా నిర్మలలో కూడ ప్రభుత్వ భవనాలపై జండాల ప్రతిష్ఠ జరిగింది.

బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయి శ్రీమతి హలీమున్నిసా బేగం త్రివర్ణ పతాకావిష్కరణ చేస్తూ విద్యార్థినులు, మహిళలు అంబర్ చరఖా నుపయోగించుటలో శిక్షణ పొందవలసిందని విజ్ఞప్తి చేశారు. శ్రీమతి ముస్తఫాఅలీఅక్బర్ వందన సమర్పణ చేశారు. సభకు ముందు విద్యార్థిని గైడ్లు,విద్యార్థినులు ప్రభాత ఫేరీలో పాల్గొన్నారు. రాత్రి పాఠశాల భవనం దీపాలతో అలంకరించబడినది.

మంచిర్యాలలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మంచిర్యాలలో ఉదయం ఐ. ఎన్. టి. యు.సి. నాయకత్వాన ప్రభాతఫేరీ జరిగింది. దీనిలో వలంటీర్లు, పిల్లలు పాల్గొన్నారు. యూనియన్ కార్యాలయంవద్ద శ్రీ రాజయ్య జాతీయ జండా నెగురవేశారు. పిల్లలకు తీపి పదార్థాలు యివ్వబడినవి. సిమెంట్ వర్కర్స్‌క్లబ్ ఆధ్వర్యాన క్రీడాపోటీలు నిర్వహించబడినవి. సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ ఆర్.ఎన్. జైపెరేడ్ మైదానంలో జండా నెగురవేశారు. సాయంత్రం పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు.

రాంపల్లి దాయిరాలో

జనవరి 26 న ఉదయము 7 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలుకలిసి గ్రామములో ప్రభాత్ ఫేరీచేసిరి, ఉదయము 8 గంటలకు పాఠశాలఆవరణలో శ్రీ కాసల సదానందస్వామి (ప్రధానోపాధ్యాయులు)పతాకారోహణము జరిపిరి.

తర్వాత శ్రీ సూర్యనారాయణ శర్మ (పంచాయతి సభ్యులు) అధ్యక్షతన సమావేశము జరుపబడెను. శ్రీ ఉప్పల బాలరాజయ్య, శ్రీ బి. చందర్యయ్య ఉపన్యాసములిచ్చిరి. శ్రీ కాసల సదానందస్వామి రిపబ్లిక్ దినముయొక్క ప్రాముఖ్యమును మరియు ప్రజలహక్కులు, బాధ్యతల గురించివివరించిరి. ఈసమావేశములో మరి కొందరు ప్రముఖులు ఉపన్యసించిన పిదప విద్యార్థులకు మిఠాయిపంచనైనది.

సాయంత్రము4గంటలకు శ్రీసూర్యనారాయణ శర్మ అధ్యక్షతన పాఠశాల క్రీడాస్థలములో ఆటల పోటీలు జరిగినవి. అందులో గెలుపొందిన వారికి శ్రీ బాలరాజయ్య బహుమతులు పంచారు.

గద్వాలలో

గద్వాలలోని అనేక అధికార, అనధికార కార్యాలయాలలో జరిగిన నేటి రిపబ్లిక్ దినోత్సవాలన్నిటికీ గద్వాలలోని వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థినీ బృందాలే జీవము ప్రసాదించినవనవచ్చును. ఆరోజు స్థానికంలోని అన్ని పాఠశాలల బాల బాలికలు చక్కనియూనిఫారములతో జాతీయగానాలతో నగరవీధులన్నిటా జరిపిన ప్రభాతఫేరీలక్కడే సైరాళ్యములో మునిగిన ప్రజానీకాన్ని కొంత బయటకు మేలుకొలిపినది.

స్థానికంలోని ఆర్ట్సు మరియుసైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాలు; గద్వాల పురపాలక సంఘావరణలో చైర్మన్ శ్రీ పి. వి. నాయుడు విశాల సహకార సంఘ పజాన శాసన సభ్యులు శ్రీ డి. కె. సత్యారెడ్డి, చేనేత సహకార సంఘ కార్యాలయం పంచాయతీ సమితిలో ఆయాకమిటీల అధ్యక్షులునూ, మాతాశిశు పోషణ సంఘ కార్యాలయములో మాతాశిశు పోషణపర్యవేక్షణాధికారిణియు పతాకారోహణలు గావించారు.

గద్వాల మండల కాంగ్రెస్ కార్యాలయంమీద, నగరగర్భములోని తేరుమైదానంలోనూ గద్వాల మండల కాంగ్రెస్ అధ్యక్షులుజండావందనంలు గావించారు.

తేరు మైదానంలో జరిగిన పతాకోత్సవంలో అధ్యక్షులు శ్రీ గట్టు నర్సింహయ్యగారు సందేశమిస్తూ ప్రథమ, ద్వితీయ పంచవర్షప్రణాళికల ప్రగతిని సమీక్షించి, మూడవపంచవర్ష ప్రణాళికా వివరాల వివరిస్తూ, దేశ పటిష్ఠతకూ, ప్రగతికీ ప్రణాళికలకన్న ప్రజలలో సమైక్యత అవసరమంటూ అందుకై యీ పర్వదినంనాడు అందరూ శపథం చేయాలని అభ్యర్థించారు.

ఉత్తర విజయపురిలో

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో, నాగార్జున సాగర్ డాంవద్ద కొత్తగా వెలసిన విజయపురిలో లెక్కలేనన్ని వేడుకలు జరుపబడ్డాయి. అన్ని వర్గాలకు చెందిన అశేష ప్రజానీకం వీటిలో పాలుపంచుకొని దిగ్విజయం చేశాయి.

నవీన నగరంగా విలసిల్లుతున్న విజయపురిలో అంచే కృష్ణానదికుత్తర దిగ్ భాగంలో గత ఐదేండ్లుగా ఊరు వృద్ధిచెందుతోంది. విఖ్యాతి గాంచిన ప్రాచీనఇక్ష్వాకుసామ్రాజ్య రాజధాని నగరముగా పేరొందిన యీప్రాంతాన మొన్న జరిగిన పెరేడ్, ప్రార్థన-నృత్య, గీత నాటక ధ్వనులు పాత అనుభూతులను గుర్తుకు తెచ్చాయి.

ఇండ్ల వద్ద కార్యాలయాలమీద పురప్రముఖులు, అధికారులు ప్రతిష్ఠించిన పతాకాలు ఆకాశవీధిలో కళకళలాడుతూ విహరించాయి. నిరాడంబరంగా వారంతా వందన సమర్పణతో ప్రమాణాలు చేయడం కూడ జరిగింది.

ఇక్కడ ఆరోజులో చెప్పుకోదగిన ఘట్టం, కాలనీలో జరిగిన ఖురాన్, బైబిల్, భగవద్గీతపారాయణత్రతుపు. ఇది పూర్తి అయినమీదట నాగార్జున సాగర్ డాం సూపరింటెండింగ్ యింజినీరు మేజరు రామస్వామి వేలాది ప్రజల సమక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ చేసిన ప్రసంగంలో అధికారులు సిబ్బంది సమధికోత్సాహంతో తాము నిర్వహిస్తున్న యీబృహత్తర నిర్మాణ కార్యక్రమాన్ని సఫలీకృతం చేయుటలో కాలాన్ని శక్తిని రెండింతలుగా పెంచి దేశాన్ని పునర్నిర్మించుటలో భాగస్వాములమేనన్న భావంతో జీవనాన్ని నివారించే కృషి గావించి పని చేస్తున్నామన్న విశ్వాసంతో వ్యవహరించవలసిందని సలహా యిచ్చారు. దేశాభ్యుదయంలో యీకృషికి అంతర్భాగమేనని, ప్రధానినెహ్రూ వాంఛిస్తున్న సత్ఫలితాలను సాధించడానికే యీ ప్రయత్నం సాగుతోందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆయనఉద్బోధించారు. మేజర్ రామస్వామి, డాం నిర్మాణకృషిలో పాల్గొని అమోఘంగా పనిచేసినకార్మికుల సేవా నిరతిని శ్లాఘించారు.

తర్వాత కుడికాలువల సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ ఎన్. విఠలపతిరావు మాట్లాడారు. సభతర్వాత పిల్లలకు తినుబండాలు బహూకరించబడినవి.

సాంస్కృతిక, ప్రదర్శనాలు నాటకాలు రాత్రి ప్రొద్దుపోయేవరకుఅన్ని శాలనీలలోను నడిచాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠు నివారణ వారోత్సవం

హైదరాబాద్, జనవరి 29

ఆంధ్ర ప్రదేశ్‌లో కుష్ఠు నివారణ వారోత్సవ సందర్భంగా, యీ నెల 30 వ తేదీ సాయంత్రం 5 గం॥ 30 ని॥ లకు ఐ. ఎమ్. ఎ హాలులో ఒక బహిరంగ సభ జరుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రజారోగ్య, వైద్య శాఖామాత్రి, శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాద్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో హిందీ కుష్ఠు నివారణ సంఘం ఒక చిన్న ప్రదర్శనాలను యేర్పాటు చేసింది. కుష్ఠు వ్యాధినివారణ కృషిని వివరించే పోస్టర్లూ, ఫొటోలూ, ఛార్టులూ అందులో ప్రదర్శించబడ్డాయి.

ఆ శాలవద్ద ప్రత్యేక ఫిల్ము ప్రదర్శనలుకూడా యేర్పాటుచేయబడ్డాయి.

అత్యవసర వస్తువుల కంట్రోల్ జీవితం పొడిగింపు

రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్సు

హైదరాబాద్, జన 29

అత్యవసరవస్తువులుగా పేర్కొంటూ ఆంక్షలు విధించడానికి (శాశ్వాలిక అధికారాలు) నిర్దేశించబడ్డ 1956 ఆంధ్రప్రభుత్వ చట్టమును, 1961 జనవరి 25 నుంచి 1966 జనవరి 25 వరకు అమలు పరచుటకు వీలుగా దాని జీవితాన్ని పొడిగిస్తూ రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్సు జారీ చేశారు.

ఒక అణా నాణెము

హైదరాబాద్, జనవరి 29

ఒక అణా నాణెము చెల్లదని ప్రభుత్వము ప్రకటించువరకు అది చెల్లుబడిలో ఉంటుందని, ప్రజలు నిరభ్యంతరముగా అణా నాణెములను పుచ్చుకోవచ్చునని ఒక ప్రభుత్వ ప్రకటనలో తెలియ జేయబడినది.

ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ డిపార్టుమెంటు
టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరింపబడిన జైళ్ళకు ది 1-4-1961 నుండి ది. 31-3-1962 వరకు ఆహార పదార్థములు, ఇతర కిరాణా సరుకులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు సదరు జైళ్ళకు ఎదురుగా వ్రాయబడిన తేదీలలోగా అంగీకరింపబడును.

వరుస నెం.	జైలు పేరు	టెండర్ అంగీకరించుటకు ఆఖరు తేది.
(1)	(2)	(3)
1.	సెంట్రల్ జైలు, విశాఖపట్నం బోర్స్టల్ స్కూల్, విశాఖపట్నం	17-2-1961
2.	సెంట్రల్ జైలు, రాజమండ్రి	20-2-1961
3.	స్పెషల్ సబ్ జైలు, నెల్లూరు	21-2-1961
4.	సెంట్రల్ జైలు, వరంగల్	23-2-1961
5.	సెంట్రల్ జైలు, హైదరాబాద్, జిల్లా జైలు, సికింద్రాబాద్, జూనియర్ సర్టిఫైడ్ స్కూలు, ఆగ్జిలరీహోమ్, గరల్స్ సర్టిఫైడ్ స్కూల్, గరల్స్ రిమాండ్ హోమ్, హైదరాబాద్	25-2-1961
6.	జిల్లా జైలు, సంగారెడ్డి	27-2-1961
7.	జిల్లా జైలు, నిజామాబాద్	28-2-1961
8.	జిల్లా జైలు, కరీంనగర్	2-3-1961
9.	జిల్లా జైలు, మహబూబ్‌నగర్	4-3-1961
10.	జిల్లా జైలు, నల్లగొండ	6-3-1961

(2) హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరములలోని అన్ని జైళ్ళకు సరకులు సప్లయి చేయుటకు, హైద్రాబాద్ సెంట్రల్ జైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు (Common Tenders) అంగీకరించెదరు.

(3) పూర్తి వివరములను సదరుజైలు సూపరింటెండెంట్లకు వ్రాసికొని పొందవలెను.

యస్. యం. హస్సన్
ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ ఇన్‌స్పెక్టర్-జనరల్
హైద్రాబాద్-(దక్కన్)

టెండర్ నోటీసు

నూతనముగా లివర్ స్టాక్ ఫరమ్‌లకు మంజూరయిన 8 తాత్కాలిక నిర్మాణములు, ఒకటి ఖానాపూర్, నర్సంపేట తాలూకా, వరంగల్ జిల్లా, ఒకటి, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరునందు మరియు అనంతపూర్ జిల్లాలోని సిద్దిరామ

కుటుంబ నియంత్రణ

కొన్ని వివరాలు

కొత్త ఢిల్లీ, జనవరి 29

1960 నవంబరు వరకు సేకరించిన వివరాలనుబట్టి, దేశంలో గ్రామీణ ప్రాంతాలలోను, పట్టణ ప్రాంతాలలోను మొత్తం 8,049 కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలున్నాయని తెలుస్తున్నది. ఇందులో గ్రామీణ చికిత్సా కేంద్రాలు- 2,528; పట్టణ చికిత్సా కేంద్రాలు-5521.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ సందర్భంగా సుమారు 82.42 లక్షల మంది ప్రజలను కలుసుకోవడం జరిగింది. 18.40 లక్షల మందికి కుటుంబ నియంత్రణ విషయమై సలహాలు ఇవ్వబడ్డాయి

1956నుంచి యింతవరకు 1,78.047 మందికి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు జరిగాయి. వీరిలో 41,786 మంది పురుషులు; 66,261 మంది మహిళలు. ఇంతవరకు అందిన సమాచారాన్ని బట్టి. కుటుంబ నియంత్రణ విషయంలో శిక్షణ పొందిన లేదా పొందుతున్న మొత్తం వ్యక్తుల సంఖ్య 3,332. ఇంతవరకు 257 ప్రత్యేక కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరాలు మంజూరు అయినాయి. వీటిలో 183 రాష్ట్ర ప్రభుత్వాలకు 71 కుటుంబ నియంత్రణ విద్యా ప్రవర్తకులకు, స్థానిక విద్యా సంస్థలకు మొదలైనవారికి ఉద్దేశించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 108 గ్రామీణ కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలు, 46 పట్టణ కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలు ఉన్నాయి.

ప్రకటన

"డెయిలీన్యూస్" మెషీన్ అకస్మికంగా చెడిపోయి నందున 1961 జనవరి 30 సోమవారమునాడు పత్రిక వెలువడదు. పాఠకులు, ప్రకటనదారులు యీ విషయాన్ని గమనించ ప్రార్థన.

మేనేజర్

6 వ సంయుక్త వారము

ఎ.వి.ఎమ్స్ సాంఘికచిత్రము

బింద్యా

(హిందీ)

రాజ్ బాలరాజ్ సహాని,పద్మిని, జగ్‌దీప్, డేవిడ్,విజయచౌదరి, ఓ.ప్రకాష్, మిహోముంతాజ్.

ప్రభాత్

హైదరాబాద్.

3 ఆటలు: 2-45, 6.15, 9-30.

అలంకార్

సికింద్రాబాద్.

2 ఆటలు: 6-15, 9-30

కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

(Bahar)

3-2-61 నుండి మ్యాటినీతో ప్రారంభం!

హోమివాడియా సమర్పించు :

జింబో నగర ప్రవేశం

లిబర్టి బషీర్ బాగ్. (Nima)

ప్రకాశ్ మంగల్ హాట్. త్రిశ్రా విడుదల.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము

నాకు చదువు రావడంలేదని మా నాన్నగారి దుగ్ధ

నాది అసలే చిన్న తలకాయ,

దానికితోడు ముద్దు పట్టి మా అమ్మ

"మా అమ్మో, మా బొమ్మో" అని

నిముసము తూ ఉండేది.

అందువల్ల నాకు చాలా మతిమరుపు కలిగి పోయిందట నాకు దక్కింది, మా అమ్మకు చిక్కకుండా ఒక్కటే ఉంది అదేమిటో

అన్నపూర్ణా వారి :

వెలుగు నీడలు

చూచి తెలుసుకోండి.

దీపక్ ప్యారడైజ్

2 ఆటలు 6-00, మరియు 9-30 గం॥

—నవయుగ రిలీజ్.

పోమిమారుళ్లలో ప్రాంతీయ రాట్నముల పంపిణీ

పోరుమామిళ్ళ, జన 29

పోరుమామిళ్ళలో ఖాదీ గ్రామోద్యోగ కమీషనువారి కార్యాలయమున ప్రాంతీయ చరఖా పంపిణీ కార్యక్రమం యీనెల 5 వ తేదీన జరిగింది. కడపజిల్లా నవ నిర్మాణ సమితి ఆధ్వర్యమున ఈ రాట్నములు వితరణ చేయబడినాయి.

ఈ పంపిణీ కార్యక్రమానికి స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీహుస్సేను రెడ్డి అధ్యక్షతవహించారు. ఈ కార్యక్రమములో శ్రీ రామసుబ్బారెడ్డి, శ్రీ వెంకటరమణ, శ్రీ వీరనారాయణ రెడ్డి, ఖాదీ కార్యకర్తలు మున్నగువారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమము సూత్ర యజ్ఞముతో ప్రారంభమైనది. జిల్లా నవ నిర్మాణ సమితి అధ్యక్షులు శ్రీ బి.కె. రామారావు అధ్యక్షుని ఆహ్వానిస్తూ "ఖాదీ ఈనాడు పుట్టినదికాదు. మానవుడు గుడ్డకట్టాలని తలచినప్పుడే ఆరంభమైంది. అప్పటి నుండి ప్రతి గ్రామంలోనూ కిడురు, కవ్వం ఆడేవి. కాని నేడు మనిషే మహోదయం యంత్ర చక్రాలకు బానిస అయిన దగ్గర నుండి ఈరెండూ పల్లెలలో బొత్తిగా కన్పించడములేదు. తరతరాలనుండి వస్తున్న వృత్తిని, కళని మరచిపోయి దానికే తిరిగి "ఖద్దరు" అని పేరుపెట్టుకొన్నాము. కదురు ప్రతిగ్రామాన అడినపుడు నేడు దేశ ఆర్థిక రంగంలో పొడసూపుతున్న ఇన్ని క్లిష్ట సమస్యలు తలెత్తవు. పైగా దీనివలన మనలోని నిష్క్రియత్వాన్ని పారద్రోలినవారమౌతాము కూడా" అని అన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఖాదీలోని ఆధ్యాత్మిక ప్రవృత్తిని చక్కగా విప్పి చెప్పారు. సభలో శ్రీరామసుబ్బారెడ్డి; శ్రీ వీరవాతాయణరెడ్డి తదితరులు మాట్లాడారు.

అనంతరం సభాధ్యక్షులు గ్రామస్థులకు ప్రాంతీయ రాట్నములు పంచిపెట్టారు. గ్రామ సహాయక్ శ్రీ టి.పి. బాలమునిరెడ్డి వందన సమర్పణలతో కార్యక్రమం సమాప్తమయినది.

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవం

మానుకోట, జన 29

హిందీ ప్రచార సమితి అధ్యక్షుడు శ్రీ హరికిషన్ యాదవ్ అధ్యక్షతన 22 వ తేదీన జరిగిన సమావేశములో, న్యాయవాది పురపాలక సంఘాధ్యక్షులైన శ్రీ కె. గోపాలరావు, గత సంవత్సరము సెప్టెంబర్ నెలలో జరుపబడిన వివిధ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన దాదాపు 20 విద్యార్థులకు సర్టిఫికెట్లు పంచిపెట్టారు. తదనంతరము ప్రసంగిస్తూ. శ్రీగోపాలరావు విద్యార్థులకు క్రమ శిక్షణ మరియు సత్శీలము ఎంతో అవసరమని ఉద్బోధించారు.

కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ ఉత్తీర్ణ శాతము తెప్పుకోదగిన విధంగా లేదని పేర్కొన్నారు.

సభాధ్యక్షుడు శ్రీ హరికిషన్ హిందీకి ప్రస్తుత మున్నటువంటి జాతీయ ప్రాధాన్యత వలన ఎక్కువ సంఖ్యలలో విద్యార్థులు హిందీ పరీక్షలకు వెళ్ళి విజయవంతులు కావటము సమంజసమన్నారు.

ఆయుర్వేదవిద్యాపాఠ్య ప్రణాళిక

ప్రతిపాదనలకు కేంద్ర పరిశోధనా మండలి ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 29

కేంద్ర ఆయుర్వేద పరిశోధనా మండలి ఉపసంఘం రూపొందించిన ఆయుర్వేద విద్యా పాఠ్య ప్రణాళికను దేశం అంతటా ఆయుర్వేద కళాశాలలలో ప్రవేశపెట్టడానికి మండలి తన ఆమోదాన్ని తెలియచేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. టాండన్ అధ్యక్షతన మండలి ఇటీవల ఇక్కడ సమావేశం అయింది. మండలి ఆమోదించిన ఆయుర్వేద విద్యావిధకం వైద్య-ప్రాతిపదిక డాక్టర్లను తయారు చేయడానికి ఉద్దేశించబడింది. జాతీయ ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమాలలో వీటిని వినియోగించుకోడానికి వీలు అవుతుంది. అంతేకాక ప్రాతిపదిక, ప్రాయోగిక ఆయుర్వేద శాస్త్రాలలో శాస్త్రీయ పరిశోధనలు జరపడానికి వీరికి ఈ శిక్షణతో ఎక్కువ అర్హత ఏర్పడుతుంది. ఔషధాలు ఓషధులను సర్వేచేయడం, పోల్చడం, పెంచడం, నిలవచేయడం, రకాలవారీగా వేరు పరచడం, పంపకం, వాటి గుణాలు, లక్షణాలు మొదలైనవాటిని గురించి పరిశోధనచేయడం ఇందుకు సంబంధించి. చర్చాగోష్ఠిచేసిన సిఫార్సులను మండలి ఆమోదించింది.

చికిత్సకు ఉపయోగకరమైనవని నమ్మకం ఉన్న 190 లేదా 200 ఓషధులూ, ఔషధాలను గురించి శాస్త్రీయంగా పరిశోధనలు సాగించడానికి వెంటనే 10 లేక 15 పరిశోధనాశాలలను ఏర్పాటు చేయాలని చర్చాగోష్ఠి సిఫార్సు చేసింది.

ఆయుర్వేద గ్రంథాల్ని, ఔషధోత్పత్తి విషయాలవారీగా పాఠ్యపుస్తకాలనూ, తయారుచేయాలని ఉపసంఘం చేసిన సిఫార్సులను కూడా మండలి ఆమోదించింది.

1. కొత్త ఆయుర్వేద కళాశాలలను ఏర్పాటుచేయడం, ఉన్నవాటి ప్రతిపత్తిని పెంచడం; 2. ఆయుర్వేదంలో పోస్టు గ్రాడ్యుయేటు, పరిశోధనా సంస్థను నెలకొల్పడం; 3. ప్రాయోగిక పరిశోధన; 4. ఆయుర్వేదంలోని ప్రాతిపదిక సూత్రాలను గురించిన పరిశోధన; 5. ఓషధీవనాలు; మ్యూజియాల ఏర్పాటు వీటికి తృతీయ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వదగు ఆర్థిక సహాయాన్ని గురించి కూడా మండలి చర్చించింది. ఈ విషయాన్ని ఒక ఉపసంఘానికి నివేదించాలని మండలి నిశ్చయించింది.

ఆదుర్రు గ్రామంవద్ద బౌద్ధ స్తూపం

రోడ్డు సౌకర్యాలకై అభ్యర్థన

ఆదుర్రు, జనవరి 29

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా ఆదుర్రు గ్రామంలో వైనతేయం గోదావరి తీరమున సుమారు ఇరువది మూడు శతాబ్దములక్రిందట అశోక చక్రవర్తి పరిపాలనలో నిర్మించబడిన బౌద్ధ స్తూపం 15 సంవత్సరముల క్రిందట శ్రీమాదేమండ రామారావుచే గుర్తించబడి, వారు ప్రభుత్వమునకు తెలియపరచగా ప్రభుత్వం దానిని పురాతత్వశాఖకు అప్పగించినది. కాని యీ యాత్రాస్థలమునకు రోడ్డు సౌకర్యము లేనందున యాత్రికులు, గ్రామవాసులు పెక్కు యిబ్బందులు పడుచున్నారు. ఈనెల 18 వ తేదీన కేంద్ర సమాజ వికాసశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, అమలాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, రాజోలు తాలూకా తహశీలుదారు, బి. డి. ఓ. తదితర అధికారులు స్తూపంవద్ద సమావేశముజరిపిరి. గ్రామప్రజలు సుమారు 400 మంది సమావేశములో పాల్గొనిరి. బుద్ధ భగవానుని గురించి, బౌద్ధమత ధర్మములనుగురించి పెక్కు ఉపన్యాసములు జరిగినవి స్తూపం అభివృద్ధిని గురించి. రోడ్డును త్వరలో వేయించుటను గురించి ప్రజలు శ్రీబి. ఎస్. మూర్తిని కోరగా అచిరకాలములోనే ప్రయత్నము చేస్తామని వాగ్దానము చేసిరి.

(ఒ. వి.)

వన్నవాడలో జిల్లా కాంగ్రెస్ నాయకుల ఉపదేశం

జానంపేట, జనవరి 29

వన్నవాడగ్రామం తాలూకామహబూబు నగరంలో చేరినది. ఈ మధ్య ఇచట జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ కె. సిద్ధిలింగప్ప అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిగినది. ఇట్టిసమావేశములో శ్రీ ఏగూరుచిన్నప్ప ఎం. ఎల్. ఏ; శ్రీ రాఘవేందర్ రావు (తాలూకా కాంగ్రెసు కమిటి అధ్యక్షులు) ఉపన్యసించారు. శ్రీ చిన్నప్ప తమ ఉపన్యాసంలో గ్రామ రాజ్య ప్రాముఖ్యమును తెలుపుచు, నీతినిజాయితి, నిస్వార్థపరులకు ప్రజలు ఓటు యిచ్చి గ్రామ పంచాయతి సభ్యులను ఎన్నుకోవ లని ఉపన్యసించిరి.

అరకులోయలోని పాడిరంగి గ్రామంలో రిజిజనులు గుట్టువనులు నేర్చుకుంటున్నారు.

ఉచిత మధ్యాహ్న భోజన వసతి

అబ్బయ్యపాలెం సమితిలో రు. 5600 విరాళ సేకరణ

మహబూబాబాద్, జన 29

ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బీదవిద్యార్థులకు ఉచిత మధ్యాహ్నపు భోజన సదుపాయ ఏర్పాట్లు కలుగ చేయుట కొరకై క్రిందటి నెలలో అబ్బయ్యపాలెం పంచాయతీ సమితికి చెందిన అధికారులు అనధికారులు ఒక ఉద్యమము జరిపి ప్రజలవద్ద నుంచి దాదాపు రు.5,600 విలువగల 140 బస్తాల వడ్లు విరాళంగా ప్రోగు చేశారని తెలియుచున్నది ఇవిగాక కొన్ని వాగ్దానాలుగూడ పొందారని భావించబడుతున్నది. ఈ విరాళాలు మరియు కొంత సమితి ధనము కలిపి సమితి ప్రాంత విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాలు కలుగచేస్తారని ఒక సమితి ప్రతినిధి చెప్పారు.

ఆలూరు గ్రామంలో మధ్యాహ్న భోజనం

జనవరి 11 న జడ్‌చర్ల బ్లాకు ఎస్. ఇ. ఓ. శ్రీ ఎ. భీమయ్య సలహా ప్రకారము గ్రామ సర్ పంచ్ శ్రీ ఆలూరు వెంకట్రావు ఇతర సభ్యులు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ యస్. నారాయణరెడ్డి కలిసి రెండే రెండు గంటలలో మూడు మాసములకు సరిపోయే సాదర్ సేకరించి, వెనువెంటనే వంట చేయించి. శ్రీ రాఘవేంద్రరావుగారి అధ్యక్షతలో (10) మంది విద్యార్థులకు మ[illegible] భోజనము ప్రారంభించారు.

మహబూబాబాద్‌లో వస్తుప్రదర్శన

మహబూబాబాద్, జన 29

స్థానిక బేసిక్ ట్రైనింగ్ పాఠశాల వారు ఏర్పాటుచేసి గత 20న ఈ ఊరు సందర్శించిన రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డిచే ప్రారంభోత్సవము చేయబడిన వస్తు ప్రదర్శనము చాలామంది ప్రజలను ఆకర్షించుచున్నది. స్థానిక ప్రజలు మరియు సమీప ప్రాంతాల ప్రజలు గుంపులుగుంపులుగా వచ్చి ఈ ప్రదర్శనమును చూచి ఆనందిస్తున్నారు.

బేసిక్ ట్రైనింగ్ పాఠశాల ఉపాధ్యాయ శిక్షణలచే చేయబడిన అనేక వస్తువులు ఈ ప్రదర్శనములో పెట్టబడి ఉన్నవి

ఈ పాఠశాల ప్రారంభమైన కొద్ది రోజులలోనే ఉపాధ్యాయ బృందము పూర్తిగా లేకుండను ఇంతవని జరిపినందుకు పాఠశాలను, ప్రజలు పొగడుతున్నారు.

విద్యఅందరిప్రాథమిక హక్కుగా రూపొందాలి

శ్రీ జి. ఎల్. మెహతా స్పష్టీకరణ

కలకత్తా, జనవరి 29

అందరికి సమాన అవకాశాలు లభించవలసినవాటిలో విద్య అన్నిటికన్న ముఖ్యమయినదని, అదిలేకున్న ప్రజాస్వామ్యము సక్రమంగాపనిచేయలేదని, విద్యాశాలలు ఏకొద్ది మందికో పరిమితం కాక అందరికి ప్రాథమిక హక్కుగా రూపొందాలని కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమిస్తూ అమెరికా దేశమందలి మాజీ రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా నేడిచ్చారు అన్నారు.

"పౌర జీవితానికి, సాంఘికాభివృద్ధికి విద్య చాలా అవసరం. ప్రతియొక్కరికి కొంతవరకయినా విద్యావకాశాలులభించాలి. విశ్వవిద్యాలయాలందలి విద్య అర్హతగలవారికి లభింపజేయాలి. అర్హత ఉండి డబ్బులేనంతమాత్రాన విశ్వవిద్యాలయ విద్యకు ఆటంకం కలిగించకూడదు. విశ్వవిద్యాలయాలందు అందరికి అవకాశం కలిపించుట దుష్కరము. అయితే యోగ్యులైనవారికే ప్రవేశమివ్వాలి. ఇది చిక్కు సమస్యే. అయినా ప్రయత్నించాలి" అని శ్రీ మెహతా కోరారు.

విశ్వవిద్యాలయాలను విడచిన పట్టభద్రులు ఉద్యోగాన్వేషణకు బయలుదేరుట మన సాంఘిక జీవితానికే కళంకం. విద్యార్థులకు జీవనోపాధి కలిగించు విద్యను బోధించాలి అని ఆయన చెప్పారు.

హైద్రాబాదు-ఎ

మంగళవారం జనవరి 31

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6 40 భక్తి రంజని, 7.00 తెలుగు, 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 మీరా ఉదయవర్, 8-45ప్రసార సమాప్తి.

మ॥ 12-30కార్మికులకార్యక్రమం 1.00 ఎల్. రాయన్న, శంకరరావు, 1-15 సుగం సంగీత్, 1-30 వాద్య గోష్ఠి, 1-50తె-వా, 2-00 తుమ్రీ, దాద్రా, 2 0 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-45 హైస్కూళ్ళకు, 4-15ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ కోర్కెలకు, 7.00 తె-వా, 7-15 మరాఠీ కోర్కెలకు, 7-30 సాహిత్య నందిని (విజయవాడనుండి రిలే), 7-45 కోర్కెల ఉత్తరాలకు జవాబులు (హిందీ) 7-50 రవీంద్రనాథ్‌కి కవితానే ఇలాచంద్ జోషి, 8-00 కోర్కెలకోసిన పాటలు, 8-30 మీరా ఉదయవర్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శంకర్ రావు: నిశాన్ దేశ్, 9-45 సుగమ్ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

[illegible]ద్రాబాదు -బి

49 02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయొలిన్, 2 20 షేక్ హుసేన్ సాహెబ్, 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

3.45 హైద్రాబాదు ఎ వలె, 4-ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా. 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30హైదరాబాదు ఎ వలె, 7-45 సంస్కృతనాటిక (విజయవాడ నుం. రిలే), 8-15 హైద్రాబాద్ ఎ వలె, 9-15 వీణధనమ్మాళ్, 9-30 హరికథ (విజయవాడనుండిరిలే), 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7.00 తె-వా, 7-15 సి. వి. మాలతి: వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే) 1.00 పేరంటం, 1-30 త్యాగరాజ మేళరాగ కీర్తనలు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 లలిత సంగీతం, 3-45ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే). 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని రేడియో నాటకం (భాస) సంస్కృత నాటిక, 8-15 సి.వి. మాలతి, 8-30 కల్పలత, 9-00 ఆం-వా, 9-15 పునశ్చరణ-సంగీతశిక్షణలో చెప్పినకీర్తనలు 9-30 హనుమదుత్సాహము, హంకథ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దేవ్యాలయంలో ఆభరణాలు చోరీ

ఆదుర్రు, జన 29

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా ఆదుర్రుగ్రామంలో అనాది నుంచీ గల శివాలయములో దొంగలు ప్రవేశించి దేవి ఆభరణములు సుమారు రు. 800 విలువగలవి తస్కరించిరి. ఆలయావరణమును అపవిత్రంపాలు కూడా గావించిరి. (స్వ.వి.)

పరంగల్‌లో కిళ్ళీకొట్ల నిర్మాణం

పురపాలక సంఘం చేపట్ట నున్నట్లు సంఘ ధ్యక్షునిచేవెల్లడి

వరంగల్, జన 29

పురపాలక సంఘ స్థలావరణలో అనువైన చోట్ల కిళ్ళీషాపుకొట్ల నిర్మాణముచేసి అద్దెరూపంలో యివ్వగలమని దానివల్ల కిళ్ళీషాపుల వారికి ఒక విధంగా ఆర్థిక యిబ్బందులు తొలగడమేకాక పట్టణం శోభాయమానముగా వుంటుందని పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ అరెల్లి బుచ్చయ్యగారు ఈ మధ్య పురపాలక సంఘ కార్యాలయంలో కిళ్ళీషాపు అసోసియేషన్ ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ అన్నారు.

కిళ్ళీషాపు అసోసియేషన్ వారి మెమోరాండంలో వివరించిన ప్రకారం కిళ్ళీ షాపులవారికొట్లు కాల్వలపై నున్న వాటిపై పన్నులు రద్దుచేయబడునని అన్నారు. అయితే పురపాలక సంఘ స్థలావరణలో అనగా పుట్‌పాత్‌లపై నున్న కొట్లు ప్రజలకు ఆటంకము కలుగకుండా వుండాలని, మీరూ పౌరులు కనుక యీ విషయాన్ని ఆలోచించాలని అన్నారు.

ఈ విషయాలన్నీ త్వరలో జరుగనున్న కమేటీలో పెట్టి ఆమోదింపచేస్తానని హామీ యిచ్చినారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రామకృష్ణయ్య చౌదరిగారు కూడా ఉన్నారు. వీరు ఇటీవల ప్రవేశపెట్టనున్న కిళ్ళీ షాపులవారిపై "లైసన్స్" సమస్యనుకూడా చర్చించి అటువంటి పద్ధతిని ప్రవేశపెట్టకూడదని పై ప్రతినిధివర్గం వారన్న దానికి తమ సుముఖతను వెల్లడిచేసినారు.

పన్నెండు మందితో కూడిన యీ ప్రతినిధి వర్గమునకు శ్రీ రాణి రాజమౌళిగారు నాయకత్వం వహించినారు.

జనవరి 30 న 2 నిమిషాలు మౌన ముద్ర

హైదరాబాదు, జన 29

భారత దేశ స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమరవీరుల స్మృతి చిహ్నంగా 1931 జనవరి 30 వ తేదీన ఉదయం 11 గంటలకు రెండు నిమిషాలపాటు మౌనం ఆచరించాలి.

ప్రతిఒక్కరూ మౌనం పాటించడానికి వీలుగా యీ సంవత్సరం జంటనగరాలలో క్రింది ఏర్పాట్లు చేయబడినవి

ఆరోజు ఉదయం 10-59 గంటలు మొదలుకొని సైరన్ ఏకబిగిన ఒక నిమిషం పాటు అంటే 11 గంటల వరకూ కూస్తుంది. ఈ నిమిషంలోగా కార్యాలయాలలోనూ, పాఠశాలలు, ఇంకా ఇతర స్థలాలలో పనిచేస్తున్నవారు ఎక్కడివారక్కడ నిలబడి రెండు నిమిషాలు నిశ్శబ్దంగా ఉండాలి వర్కుషాపులు, ఫ్యాక్టరీలలో పనిచేసేవారుకూడ వీలయినంత వరకు తమ పనిని ఆపి మౌనం దాల్చాలి. అలాగే రోడ్లమీద రాకపోకలు కూడా రెండు నిమిషాలు ఎక్కడివక్కడ నిలిచిపోతాయి.

11-02 గంటలు కాగానే రెండు నిమిషాల మౌనముద్ర సమాప్తమైన గుర్తుగా మరల సైరన్ ఏకబిగిని ఒక నిమిషంపాటు 11-03 వరకుకూస్తుంది.

ఇటువంటి పవిత్ర దినాన రెండు నిమిషాలు మౌనం దాల్చుడని ప్రజలందరికి విజ్ఞప్తి చేయట మవుతున్నది.

సిరికొండ పంచాయతి ఎన్నికలు

మెట్పల్లి జనవరి 29

కరీంనగర్ జిల్లా మెటుపల్లి తాలూకా సిరికొండ గ్రామ పంచాయతి ఎన్నికలు జనవరి 21 న జరిగినవి ఎలాంటి విభేదాలు, కక్షలు లేకుండా జరిగే ఈ ఎన్నికలకు కోరుట్ల్లోని మితి అధ్యక్షుడు ఉన్న 8 బ్లాకులకు పోటీ నిలబెట్టాడు. అందులో ముగ్గురు విరమించుకున్నారు మిగిలిన వారియందు ప్రజా శ్రేయోభిలాషులకే ఘనమైన విజయం లభించింది.

ఎన్నికలకు ఒక రోజు ముందుగా దాదాపు 1500 పురుషులు మరియు వేయి మంది స్త్రీలు మంగళహారతులతో పసుపు కుంకుమలతో లక్ష్మీ కళకాండ విస్తుండగా వీధి వీధి తిరిగి తమ ఊళ్ళాహ్వానాన్ని ఐక్యతను ప్రకటించుకున్నారు. ఇలాంటి ఉరేగింపు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా జరుగ లేదని పలువురు నాయకులు అనుకున్నారు. ఎన్నికల నాడు సంపూర్ణ విజయం పొందారు. సమితి అధ్యక్షులు నిలబెట్టిన అభ్యర్థులలో ఒకరి డిపాజిట్టు కూడా జప్తు అయినది. ఆనాడు ప్రజలు విజయోత్సాహంతో బ్రహ్మాండమైన ఉరేగింపు జరిపారు. సిరికొండ గ్రామంలో జరిగిన మహిళల ఉరేగింపు, వాళ్ళ ఉత్సాహం, సంతోషం చూస్తే కొంత వరకు గాంధీకలగన్న రామ రాజ్యం వచ్చిందేమో అని అనిపించింది.

అమృత వీరుల అమర ఘట్టము

హైదరాబాద్, జనవరి 29

ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి సంయోజకులు శ్రీప్రభాకర్ జీ 30 జనవరి సందర్భములో ఈ క్రింది ప్రకటన చేయుచున్నారు.

స్వాతంత్ర్యము సంపాదించి అయిదు మాసములు కాలేదు ఈలోపలే మహాత్ముడు తన భౌతిక దేహాన్ని బలి పెట్టవలసి వచ్చింది. 30 జనవరి 1948 నాటి సాయంత్రము మన చేతులారా మన తండ్రి భౌతిక దేహాము మనకు కాకుండా చేసుకున్నాము.

చేసినపాపానికి పరిహారం కోరుతూ జాతి పిత యీభస్మము సకల పుణ్యనదులలోను సమర్పించడం జరిగినది. తాము పండించిన పుణ్యపు పంటను తిరిగి తమలో దాచుకుంటూన్న నదీమతల్లులు ఉప్పొంగి పోయాయి. సమర్పించిన ప్రదేశాలలో "గాంధీమండప" మని "గాంధీఘాట్" అని వివిధములైన స్మారక చిహ్నములు వెలసి విలసిల్లినాయి ప్రతిసంవత్సరము తుతీర్థాలలో సర్వోదయ ఉత్సవములు జరుపబడుతున్నాయి. జాతిపిత అనుంగు పుత్రులు ఆయాతీర్థాలలో మునకలిడి పోయిన పుణ్యమును వెదకి పట్టుకున్నట్లు ఆశ్వాసము పొంద గలుగుతున్నారు. ఆయన సిద్ధాంతాలను మరీ ఆకళింపుచేసుకోగలుగుతున్నారు.

గాంధీజీ భస్మరాశిపై కృష్ణానదికి ప్రత్యేకాధికారమున్నది. 1921మార్చి 30, 31 తేదీలలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఈ నదీతీరమున సమావేశమైనది. ఇదే సందర్భములో దేశనిర్మాణానికి కావలసిన కార్యసూత్రాలను గాంధీజీ కనుగొనగలిగారు. నిర్మాణ కార్యక్రమమనే పంచసూత్ర ప్రణాళిక ఈ సందర్భంలోనే ఆయన దృష్టికి వచ్చింది.

కోటి రూపాయలు తిలక్ స్వరాజ్య ఫండును సేకరించుట, 25 లక్షలు రాట్నములను స్థాపించుట, కోటి సదస్యులను కాంగ్రెసులో చేర్పించుట, అస్పృశ్యతా నివారణము, మద్యపాన నిషేధము.

కృష్ణా తీరములో పై తీర్మానమును కాంగ్రెసు ఏకగ్రీవముగ ఆమోదించినది. బెజవాడ ప్రోగ్రాము అనే పేరుతో కాంగ్రెసు బృహచ్చరిత్రలో ఈ సందర్భము సువర్ణాక్షరాలతో లిఖింపబడినది. ఈ విధముగ గాంధేయ పృథము కృష్ణానది తీరాన ప్రథమంలో అయిదు రెమ్మలువేసింది. నవీన జాతీయ చైతన్యానికి ప్రధాన కేంద్రముగా పేరుమోసి, మకుటము లేని రాజధాని అని కీర్తి బడసిన విజయవాడ కృష్ణా నది ధరించిన సువర్ణ భూషణములాగా ప్రకాశిస్తున్నది

1948 ఫిబ్రవరి 12వ తేదీ కృష్ణా నది స్నానఘట్టంలో మహాత్ముని అస్థికలు సమర్పింపబడినవి. ప్రతి సంవత్సరము సర్వోదయ కార్యకర్తలు ఇక్కడ సమావేశమవుతున్నారు. తీర్థస్నానులై మహాత్ముని ప్రబోధాలను మననం చేస్తున్నారు. ప్రబుద్ధమైన ప్రేరణతో తిరిగి తమ తమ కార్యక్షేత్రాలకు తరలిపోతున్నారు.

దేశ స్వాతంత్ర్య సాధనలో బలి అయిన గాంధీగారికి స్వీయ రాష్ట్రసిద్ధికై బలిఅయిపోయిన పొట్టి శ్రీరాములు నిజమైన అనుగామిగా దేశ ప్రజలచేత గుర్తింపబడటములో ఆశ్చర్యమేమీలేదు. 1953 లో పొట్టి శ్రీరాములు అమరు డయ్యాడు. ఈయన చితాభస్మముకూడ అదే కృష్ణా ఘట్టములోకలిసి తన్ను సార్థకపరచుకున్నది. ఈ అమృత వీరుల పుణ్యపు పంటగా దేశస్వాతంత్ర్యము, భాషారాష్ట్రసిద్ధి, పంచాయతీ రాజ్య పరిపాలన ఇవన్నీ మనం వండించుకోగలిగాము. అమృతవీరులవట్ల కృతజ్ఞతాబుద్ధితో దివవరి 30వ తేదీ అనంత జీవుల సంస్మరణ దినసముగా మనము నిర్ణయించుకున్నాము.

అన్యప్రాంతములందు ఆయా నదీతీరాలలో జాతిపితకు స్మారక ఘట్టములు వివిధాలయములు వెలయించి వున్నారు, మన జాతీయ జీవితాన్ని పోషించి పెంచిన కృష్ణా నదీతీరంలో ఈ విషయమై న్యూనత ఏర్పడటం, బోసిగా కానరావడము విడ్డూరముగా ఉంటున్నది. మృతవీరుల సంస్మరణ సందర్భములో విజయవాడ దగ్గర కృష్ణాతీరాన గాంధీమహాత్ముని, పొట్టి శ్రీరాములు స్మృతికి చిరస్థాయిగ అమర ఘట్టము నిర్మించవలెనే ఆలోచన ఎంతో సమంజసమైనది.

ఇతర ప్రాంతములవలె ఈ ప్రదేశములో ఉత్సవము చేయడమే మన ఆశయముకాదు. నిర్మాణ కార్యక్రమ ప్రాదుర్భావము ఇక్కడే జరిగినది కాబట్ట